teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 176 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 22 అక్టోబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## అయోధ్య కేసుపై సీజేఐ చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు

త్వరగా పరిష్కారం చూపమని ప్రార్థించానని వెల్లడి



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): అయోధ్య కేసుపై సీజేఐ చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ కేసు విషయంలో త్వరగా ఓ పరిష్కారం చూపమని భగవంతుణ్ణి ప్రార్థించానని వెల్లడించారు. సీజేఐ సొంత ఊరు

మిగతా 2 లో



## గ్రూప్ -1 పరీక్షలు రాసే అభ్యర్థులకు సీఎం శుభాకాంక్షలు

### ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించని అధికారులు

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష జరుగుతుందో లేదోనన్న సందిగ్ధంపై సుప్రీం తీర్పుతో క్లారిటీ వచ్చింది. పరీక్షను చివరి నిమిషంలో వాయిదా వేయడం కుదరదని, ఈ విషయంలో జోక్యం చేసుకోలేమన్న సుప్రీం ఫలితాలు వచ్చేలోగా తుది తీర్పు ఇవ్వాలని తెలంగాణ హై కోర్టును ఆదేశించింది. సుప్రీం తీర్పుతో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట దక్కింది. పరీక్షలు యథావిధంగా జరగనున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష ప్రారంభమవ్వగా అభ్యర్థుల్ని 1.30 గంటల వరకే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. ఒక్క నిమిషం లేటుగా వచ్చిన అభ్యర్థుల్ని గేటు బయటే

మిగతా 2 లో

# 317 జీవో పై సబ్ కమిటీ రిపోర్ట్

### 317 జీవో పై 12 సార్లు భేటీ ఐన కేబినెట్ సబ్ కమిటీ




జీవోతో నష్టపోయిన ఉద్యోగులు 16 వేలు ఉంటారని అంచనా

కమిటీ రిపోర్టుపై సీఎస్ తో చర్చించనున్న సీఎం

స్థానికత ఆధారంగానే పోస్టింగ్స్ ఇచ్చే అవకాశం





హైదరాబాద్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): 317 జీవో బాధితులకు స్థానికత ఆధారంగానే ప్రభుత్వం పోస్టింగ్స్ ఇచ్చే అవకాశం ఉంది. అలాగే మ్యూచువల్, స్పౌజ్, మెడికల్ గ్రౌండ్ బదిలీలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చే చాన్స్ ఉంది. 317 జీవోపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వానికి ఈ మేరకు సూచనలు చేసినట్టు తెలిసింది. ఆయా శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో 317 జీవో బాధితులను సర్దుబాటు చేయాలని, మ్యూచువల్, స్పౌజ్, మెడికల్ గ్రౌండ్ బదిలీలు చేపట్టాలని, ఆ తర్వాత

మిగతా 2 లో



## ప్రజలపై విద్యుత్ భారం మోపాలని భావిస్తోంది సర్కార్

### ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థల ద్వారా 18,500 కోట్ల రూపాయల అదనపు భారాన్ని మోపేందుకు రంగం సిద్ధం చేసిందన్నారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ వివిధ మార్గాల్లో ప్రజలపై విద్యుత్ భారం మోపాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు.

హైదరాబాద్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): గృహ అవసరాలకు నెలకు 300 యూనిట్లు దాటితే ఫిక్స్ ఛార్జ్ ఐదు రెట్లు పెంచాలని భావిస్తోందని, పది రూపాయలు ఉన్న ఛార్జీని 50 రూపాయలు చేయాలని భావిస్తోందన్నారు. ఇళ్ళల్లో 300 యూనిట్లు దాటడం కామన్ గా మారిందని, విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించాలని మేము ఈఆర్సి చైర్మన్ కు వినతిపత్రం ఇచ్చామన్నారు. పరిశ్రమలన్నింటిని

మిగతా 2 లో



## గ్రేటర్ హైదరాబాద్‌లో విద్యుత్ ఎమర్జెన్సీకి ప్రత్యేక వాహనాలు

### జెండా ఊపి ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్ ): గ్రేటర్ హైదరాబాద్ లో విద్యుత్ నిలిచిపోతే ఎమర్జెన్సీ సర్వీసుల కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. ట్యాంక్ బండ్ దగ్గర డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎలక్ట్రికల్ ఎమర్జెన్సీ వెహికల్స్ జెండా ఊపి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇందన శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎండీ లు ముషారఫ్ అలీ, వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దేశంలో ఎక్కడా

మిగతా 2 లో

## కేసీఆర్ ఆస్తుల వివరాలు వెల్లడించాలి

### ఎమ్మెల్సీ కడియం శ్రీహరి డిమాండ్

కమీషన్లు వచ్చే పనులకే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపణలు



హైదరాబాద్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): కేసీఆర్ ఫ్యామిలీ నీతిమంతమైనదే అయితే ఆస్తుల వివరాలను వెల్లడించాలని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలకు ఉపయోగపడే పనులు జరగలేదన్నారు. కమీషన్లు వచ్చే పనులకే వాళ్లు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబం పదేండ్ల పాటు రాష్ట్రాన్ని

మిగతా 2 లో



## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కు సీఎం శంకుస్థాపన

### పోలీసుల పిల్లలకు నాణ్యమైన విద్యకై నిర్ణయం

రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): మంచి రేవులలో నిర్మించబోయే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కు సోమవారం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తెలంగాణలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న పోలీసుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు

మిగతా 2 లో



## కొత్త చట్టాలతో దేశ న్యాయ వ్యవస్థ అత్యంత ఆధునికమైనది

### హెచ్ఎం అమిత్ షా

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): మాదక ద్రవ్యాల వ్యాపారం, సైబర్ నేరాలు, చొరబాట్లు, ఉగ్రవాదం, కృత్రిమ మేధస్సు ద్వారా అశాంతిని వ్యాప్తి చేసే ప్రయత్నాలు వంటి ఉద్భవిస్తున్న బెదిరింపులు దేశ సైనికుల అచంచలమైన సంకల్పానికి వ్యతిరేకంగా

మిగతా 2 లో



## పరీక్షను చివరి నిమిషంలో వాయిదా వేయడం కుదరదు

### సుప్రీం తీర్పుతో గ్రూప్ 1 పై క్లారిటీ

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష జరుగుతుందో లేదోనన్న సందిగ్ధంపై సుప్రీం తీర్పుతో క్లారిటీ వచ్చింది. పరీక్షను చివరి నిమిషంలో వాయిదా వేయడం కుదరదని, ఈ విషయంలో జోక్యం చేసుకోలేమన్న సుప్రీం. ఫలితాలు వచ్చేలోగా తుది తీర్పు ఇవ్వాలని తెలంగాణ హై కోర్టును ఆదేశించింది. సుప్రీం తీర్పుతో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

మిగతా 2 లో

## దేశంలోనే తెలంగాణ కేబినెట్ బెస్ట్

### టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన కామెంట్స్



హైదరాబాద్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): దేశంలోనే తెలంగాణ కేబినెట్ బెస్ట్ అని అన్నారు టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్. కాంగ్రెస్ హయాం సువర్ణమయమని అన్నారు. కేసీఆర్ తెలంగాణను భ్రష్టు పట్టించారని

మిగతా 2 లో

## ముత్యాలమ్మ ఆలయంపై కావాలనే దాడి



### మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వాఖ్యలు

హైదరాబాద్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంపై కావాలనే దాడి చేశారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జరిగిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ ఇవాళ ఆయన రాష్ట్ర బీజేపీ నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

### రైతు కమిషన్ కు నూతన సభ్యులను నియామకం

ఈ మేరకు వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ

.. వివరాలు 2లో




## వ్యవసాయ వర్సిటీలో సీట్లను పెంచుతూ నిర్ణయం

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): 2024-25 విద్యా సంవత్సరానికి గాను జయశంకర్ వ్యవసాయ వర్సిటీలో అగ్రికల్చర్ బీఎస్సీ (ఆనర్స్) సీట్లను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వాల అవసరాలు, విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా సీట్లను పెంచినట్లుగా వర్సిటీ అధికారులు వెల్లడించారు. అదేవిధంగా ప్రత్యేక కోటాలో ఉన్న బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సు ఫీజును భారీగా తగ్గించారు. ప్రస్తుతం బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ ఫీజు రూ.10 లక్షలు ఉండగా ఆ రుసుమును రూ.5 లక్షలకు తగ్గించారు.

# 317 జీవోపై సబ్ కమిటీ రిపోర్ట్






**మొదటి పేజీ తరువాయి**

ఇంకెవరైనా మిగిలితే సూపర్ న్యూమరరీ పోస్టులు క్రియేట్ చేయాలని ప్రభుత్వానికి కమిటీ సూచించినట్టు సమాచారం. 317 జీవో ఇష్యూపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చైర్మన్ గా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 8 నెలలు అధ్యయనం చేసి సర్కార్ కు రిపోర్టు ఇచ్చింది. ఈ రిపోర్టును సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు ఆదివారం అందజేశారు. కాగా, కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై సీఎస్ శాంతికుమారితో సీఎం రేవంత్ రెడ్డి చర్చించనున్నారు. ఆ తర్వాత ఈ నెల 26న జరగనున్న కేబినెట్ మీటింగ్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 లో 317 జీవోను తీసుకొచ్చింది. దీని ప్రకారం ఉద్యోగుల బదిలీలు చేపట్టింది. అయితే, ఈ జీవోను ఉద్యోగులు వ్యతిరేకించారు. స్థానికతను పరిగణనలోకి తీసుకోకుండా ఒక జిల్లాకు చెందిన ఉద్యోగులను మరో జిల్లాకు బదిలీ చేశారని ఆందోళనలు చేపట్టారు. ఈ బదిలీల వల్ల కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోయారు. ఈ జీవోపై అప్పట్లో కాంగ్రెస్, బీజేపీ కూడా ఆందోళనలు చేశాయి. 317 జీవో బాధితులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ఈ ఏడాది ఫిబ్రవరిలో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఉద్యోగ, టీచర్ సంఘాలతో మాట్లాడి జీవోపై అభ్యంతరాలు, సవరణపై సలహాలు, సూచనలు తీసుకుంది. ప్రత్యేకంగా వెబ్ పోర్టల్ ఏర్పాటు చేసి ఆన్ లైన్ ద్వారా కూడా సలహాలు, సూచనలు తీసుకుంది.



అలాగే అన్ని శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు, కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులతోనూ సమావేశాలు నిర్వహించింది. శాఖల వారీగా, పోస్టుల వారీగా ఖాళీల వివరాలు సేకరించింది. దాదాపు 12 సార్లు కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయింది. 317 జీవోతో నష్టపోయిన ఉద్యోగులు, టీచర్లు కలిపి దాదాపు 16 వేల మంది ఉంటారని అధికారులు అంచనా వేశారు. వీరిలో ఎక్కువగా ఎడ్యుకేషన్, హెూమ్, హెల్త్ డిపార్ట్ మెంట్ నుంచి ఉన్నట్టు తేల్చారు. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో 317జీవో తెచ్చింది. అయితే ఆ జీవోలో సవరణ చేయాలంటే 36 నెలల గడువు ఉంటుంది. ఈ గడువు దాటితే కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని రాష్ట్రపతి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ గడువు దాటడంతో 317 జీవోలో సవరణకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాల్సిన అవసరం ఉంటుందని న్యాయ నిపుణులు కేబినెట్ సబ్ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో త్వరలో కేంద్రానికి రాష్ట్ర సర్కార్లేఖ రాసే చాన్స్ ఉంది.

## గ్రూప్ -1 పరీక్షలు రాసే అభ్యర్థులకు సీఎం శుభాకాంక్షలు

**మొదటి పేజీ తరువాయి**

ఆపివేయడంతో అభ్యర్థులు కన్నీటి పర్యంతమయ్యారు. చాలా కష్టపడి చదివాం సర్.. ప్లీజ్ గేట్లు తీయండి అని అభ్యర్థులు రోధిస్తున్న వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. బేగంపేటలో పరీక్షకు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థినిని లోపలికి అనుమతించకపోవడంతో గోడదూకగా.. పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. గ్రూప్ -1 పరీక్షలు రాసే అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ లో ట్వీట్ చేశారు. అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా పూర్తి ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు. ఈ పరీక్షల్లో విజయం సాధించి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కాగా రాష్ట్రంలో 563 పోస్టుల భర్తీకి నేటి నుంచి ఈ నెల 27వ తేదీ వరకూ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో 46 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరగనుండగా 31,383 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ విధించారు.

## ప్రజలపై విద్యుత్ భారం మోపాలని భావిస్తోంది సర్కార్

**మొదటి పేజీ తరువాయి**

ఒకే కేటగిరి కిందకు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం విధానాలతో రాష్ట్రంలో పరిశ్రమలు వెళ్లిపోతున్నాయని, ఫాక్స్ కాన్ సంస్థ ఇప్పటికే చెన్నైకి వెళ్ళిందని, రైతులు పూర్తిగా నైరాశ్యంలో ఉన్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మోటార్లకు మీటర్లు పెట్టాలనే ఆలోచనపై ఇప్పటి వరకు ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదని, ట్రూ అప్ చార్జీల పేరుతో 12,500 కోట్లు విద్యుత్ సంస్థలు పెంచాలని చూస్తే కేసీఆర్ తిరస్కరించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలిపిందని, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చామన్నారు. విద్యుత్ చార్జీలు పెంచితే రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని, ప్రజలను అప్రమత్తం చేసేందుకు మేము ఈఆర్సీకి వినతిపత్రం ఇచ్చామని కేటీఆర్ తెలిపారు.

## కొత్త చట్టాలతో దేశ న్యాయ వ్యవస్థ అత్యంత ఆధునికమైనది

**మొదటి పేజీ తరువాయి**

నిలబడలేవని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారకం వద్ద పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించిన సందర్భంగా, గత దశాబ్ద కాలంగా, భద్రతా దళాల అంకితభావం మరియు సమర్థత కారణంగా దేశం శాంతిని నెలకొల్పడంలో విజయం సాధించిందని షా పేర్కొన్నారు. దశాబ్దాలుగా జమ్మూ కాశ్మీర్, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలు, ఈశాన్య ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని ఆయన ఎత్తిచూపారు. పార్లమెంట్ ఆమోదించిన మూడు కొత్త క్రిమినల్ చట్టాల అమలు ఇప్పటికే అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రారంభమైందని మంత్రి పేర్కొన్నారు. ఈ చట్టాలు పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తే దేశంలోనే నేర న్యాయ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యాధునిక న్యాయ వ్యవస్థగా మారుతుందన్నారు. దేశంలోని ఏ మూలన నమోదైన నేరానికి మూడేళ్లలోగా న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. న్యాయంలో జాప్యాన్ని అధిగమించే మార్గం ఈ మూడు కొత్త చట్టాల అమలులోనే ఉందని మిస్టర్ షా నొక్కిచెప్పారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను ఎత్తిచూపుతూ, ఆయుష్మాన్ సిఎపిఎఫ్ పథకం ద్వారా 41 లక్షలకు పైగా కార్డులను పంపిణీ చేశామని, సుమారు 1422 కోట్ల రూపాయల విలువైన 13 లక్షల క్లెయిమ్‌లను పరిష్కరించామని షా పేర్కొన్నారు. ఈ కార్డు ద్వారా ఎక్కడైనా సైనికులు, వారి కుటుంబాల ఆరోగ్యాన్ని కాపాడుతున్నట్లు తెలిపారు. గృహాల సంతృప్తి నిష్పత్తిని పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## కేసీఆర్ ఆస్తుల వివరాలు వెల్లడించాలి

**మొదటి పేజీ తరువాయి**

దోచుకున్నదని విమర్శించారు. వాళ్ల దోపిడీని దోచుకున్నందుకే తనను పక్కన పెట్టారని అన్నారు. 2014 కు ముందు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సంతోష్ ఆస్తులెంత ఉన్నాయి..? ఇప్పుడెంత ఉన్నాయో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ మాయమాటలు నమ్మితే మోసపోతామని అన్నారు. బండి సంజయ్‌కి అసలు జ్ఞానం అనేది ఉందా. నిజంగా గ్రూప్-1 అభ్యర్థులకు మంచి జరగాలని కోరుకుంటే సీఎం రేవంత్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సింది. కేంద్ర మంత్రిగా ఉన్న సంజయ్ అలా రోడ్లపై కూర్చోవడం పద్ధతేనా..' అని కడియం ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తెలంగాణ అంటే రవ్వంతైనా ప్రేమ లేదన్నారు. ఇవాళ జనగామ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ఫ్యామిలీ నీతిమంతమైనదే అయితే ఆస్తుల వివరాలను వెల్లడించాలని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలకు ఉపయోగపడే పనులు జరగలేదన్నారు. కమీషన్లు వచ్చే పనులకే వాళ్లు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబం పదేండ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్నదని విమర్శించారు. వాళ్ల దోపిడీని ప్రశ్నించినందుకే తనను పక్కన పెట్టారని అన్నారు. 2014కు ముందు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సంతోష్ ఆస్తులెంత ఉన్నాయి..? ఇప్పుడెంత ఉన్నాయో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ మాయమాటలు నమ్మితే మోసపోతామని అన్నారు.

## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన



తెలంగాణ సర్కార్ అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ పాఠశాలను ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లాలోని మంచిరేవుల వద్ద యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనానికి స్థలాన్ని కేటాయించింది. ఈ స్థలంలో నిర్మించ తలపెట్టిన స్కూల్ భవనానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసి, భవన నమూనా చిత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ శాంతి కుమారి, మంత్రి శ్రీధర్ బాబు తడితరులు పాల్గొన్నారు. కాగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి 1-5వ తరగతులతో ఈ స్కూల్ ప్రారంభం కానుంది. ప్రతి ఏడాది ఒక్కో తరగతి పెంచుకుంటూ డిగ్రీ వరకు నాణ్యమైన, అత్యుత్తమ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు విద్యను అందించనున్నారు.

## దేశంలోనే తెలంగాణ కేబినెట్ బెస్ట్

**మొదటి పేజీ తరువాయి**

విమర్శించారు. రాష్ట్రాన్ని దోపిడీ చేసి అప్పుల్లో నెట్టారని విమర్శించారు. ఉద్యోగాలు ఇవ్వలేని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు రోడ్డెక్కుతారా అని ప్రశ్నించారు. గ్రూప్- 1 పై ఉన్న అనుమానాలను అధికారులతో నివృత్తి చేసుకున్నామని చెప్పారు. నిరుద్యోగులు బీజేపీ బీఆర్ ఎస్ మాయలో పడొద్దని సూచించారు. మెరిట్ స్టూడెంట్స్ కు ఎలాంటి అన్యాయం జరుగదని చెప్పారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు మహేశ్ కుమార్ గౌడ్. అన్నివర్గాల కృషితోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కార్యకర్తల పార్టీ కాంగ్రెస్.. కష్టపడే వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఉంటుందని చెప్పారు. పార్టీ మారి వచ్చిన వారికి పదవుల్లో రెండో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు మహేశ్ కుమార్.

## గ్రేటర్ హైదరాబాద్‌లో విద్యుత్ ఎమర్జెన్సీకి ప్రత్యేక వాహనాలు



**మొదటి పేజీ తరువాయి**

లేని రీతిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిచేందుకు అంబులెన్స్ తరహాలో స్పెషల్ వెహికల్స్ అందుబాటులోకి తీసుకొచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో విద్యుత్ సరఫరా లో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే.. వెంటనే పునరుద్ధరించేందుకు అంబులెన్స్ తరహాలో సీబీడి (సెంట్రల్ బ్రేక్ డౌన్) విభాగాన్ని పటిష్టపరిచేందుకు అన్ని డివిజన్ ఈ ఎలక్ట్రికల్ ఎమర్జెన్సీ వెహికల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఇవి 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు. విద్యుత్ సమస్య ఉంటే 1912 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేస్తే వెంటనే అత్యవసర సేవల సిబ్బంది అందుబాటులోకి వస్తారని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో 57 సబ్ డివిజన్లు ఉంటే.. ప్రతి డివిజన్ కు ఒక వాహనాన్ని కేటాయించామన్నారు. రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా సేవలను విస్తరిస్తున్నమన్నారు ఆయన. ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే తక్షణమే సిబ్బంది అవసరమైన యంత్ర పరికరాలతో పూర్తిస్థాయిలో స్వల్ప వ్యవధిలోనే పునరుద్ధరణ చేపడతారని ఉపముఖ్యమంత్రి వివరించారు. ప్రతి వాహనంలో ఒక అసిస్టెంట్ ఇంజనీర్, ముగ్గురు లైన్స్ సిబ్బంది అవసరమైన మెటీరియల్ తో 24 గంటల పాటు సిద్ధంగా ఉండనున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రైతు కమిషన్ కు నూతన సభ్యులను నియమించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో రైతు కమిషన్ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోదండ రెడ్డిని నియమిస్తూ గతంలో ఉత్తర్వులు ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు తాజాగా సభ్యులను కూడా నియమించింది. ఏడుగురు సభ్యులతో కూడిన రైతు కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఈ రైతు కమిషన్ లో గతంలో ఆరుగురు సభ్యులు ఉండగా ఈ సారి ఆ సంఖ్య ఏడుకు సవరించింది. ఇందులో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, న్యాయవాది సునీల్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, కె.వి.నర్సింహారెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, మరికంటి భవాని సభ్యులుగా నియామకం అయ్యారు. వీరు రెండేళ్ల పాటు పదవిలో ఉండనున్నారు.

## అయోధ్య కేసుపై సీజేఐ చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు



**మొదటి పేజీ తరువాయి**

అయిన కన్వేర్ లో సోమవారం ఆయనను సత్కరించిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. అయోధ్య కేసు నడుస్తున్నపుడు ప్రతిరోజూ దేవుడి ముందు కూర్చొని త్వరగా సమస్యను పరిష్కరించమని వేడుకున్నానని తెలిపారు. భగవంతునిపై విశ్వాసం ఉంటే ఆయనే తప్పక మార్గం చూపిస్తాడని అన్నారు. అయోధ్య కేసులో 2019లో సీజేఐ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో చంద్రచూడ్ కూడా ఒకరు. ఈ కేసులో ధర్మాసనం వెలువరించిన చారిత్రాత్మక తీర్పు గురించి నేడు చంద్రచూడ్ గుర్తు చేసుకున్నారు.

## పరీక్షను చివరి నిమిషంలో వాయిదా వేయడం కుదరదు

**మొదటి పేజీ తరువాయి**

దక్కింది. పరీక్షలు యథావిధంగా జరగనున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష ప్రారంభమవ్వగా అభ్యర్థుల్ని 1.30 గంటల వరకే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. ఒక్క నిమిషం లేటుగా వచ్చిన అభ్యర్థుల్ని గేటు బయటే ఆపివేయడంతో అభ్యర్థులు కన్నీటి పర్యంతమయ్యారు. చాలా కష్టపడి చదివాం సర్.. ప్లీజ్ గేట్లు తీయండి అని అభ్యర్థులు రోధిస్తున్న వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. బేగంపేటలో పరీక్షకు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థినిని లోపలికి అనుమతించకపోవడంతో గోడదూకగా పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. గ్రూప్ -1 పరీక్షలు రాసే అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ లో ట్వీట్ చేశారు. అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా పూర్తి ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు. ఈ పరీక్షల్లో విజయం సాధించి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కాగా రాష్ట్రంలో 563 పోస్టుల భర్తీకి నేటి నుంచి ఈ నెల 27వ తేదీ వరకూ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో 46 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరగనుండగా 31,383 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ విధించారు

## ముత్యాలమ్మ ఆలయంపై కావాలనే దాడి



**మొదటి పేజీ తరువాయి**

ముత్యాలమ్మ గుడి పై జరిగిన దాడిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇలాంటి ఘటనలకు పాల్పడేందుకు పలు టీమ్‌లు ఇప్పటికే రంగంలోకి దిగాయని ఆరోపించారు. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ నిరసన తెలిపిన స్థానికులపై పోలీసులు దారుణంగా లాఠీచార్జ్ చేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముత్యాలమ్మ గుడి దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ దర్యాప్తు రాష్ట్ర ప్రభుత్వం వల్ల కాకపోతే కేసును ఎన్ఐఏకు అప్పగించాలని కామెంట్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత కొంతకాలంగా హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లుంబినీ పార్క్ గోకుల్ చాట్ పేలుళ్లలో పదుల సంఖ్యలో జనం ప్రాణాలు కోల్పోయారని.. నేడు అలాంటి విధ్వంసానికి కొందరు తెర లేపుతున్నారని ఈటల ఫైర్ అయ్యారు. గవర్నర్‌ను కలిసిన వారిలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## అమెరికా డ్రామా... కెనడా ఓవరాక్షన్

భారత్.. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ కలవరిస్తున్న పేరు. ఒక విధంగా, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అత్యంత వేగంగా పరుగులు పెడుతున్న దేశం కూడా భారతదేశమే. ప్రపంచ ఉద్రిక్తతల మధ్య శాంతి జెండాను పట్టుకొని, సగర్వంగా ముందుకు నడుస్తున్న దేశం. అంతర్జాతీయ వేదికలపై అగ్రదేశాలతో సమానమైన స్థానాన్ని దక్కించుకుంటున్న దేశం. అయితే, ఈ సామర్థ్యమే పాశ్చాత్య దేశాలను భయపెడుతుందా..? అందుకే, భారత్‌పై నిందారోపణలు చేస్తున్నారా..? మొన్నటి వరకూ కెనడా, భారత్‌లకే పరిమితమైన వివాదంలో ఇటీవల అమెరికా కాలుపెట్టింది. ఒక విధంగా, కెనడాకు, భారత్‌కు మధ్య పుల్ల పెట్టింది అమెరికానే అనే వాదనలూ ఉన్నాయి. ఇప్పుడు చూస్తే, బ్రిటన్ కూడా తగుదునమ్మా అని తల దూర్చడానికి వచ్చింది. దీనికి తోడు.. తాజాగా ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు కెనడా ప్రధాని ట్రూడో విచిత్రమైన వాదన చేశాడు. చైనా, రష్యా బ్రాకెట్‌లో ఇండియాను దూర్చడానికి తెగ ప్రయత్నించాడు. అందుకే.. కాస్త లోతుగా వెళ్లి ఆలోచిస్తే చాలా అనుమానాలు కలుగుతున్నాయి. ఒక వైపు కెనడా ఓవరాక్షన్ చేస్తుంటే.. మరోవైపు, అమెరికా డ్రామాలు స్పష్టంగానే తెలుస్తున్నాయి. ఇప్పుడిక, యూరప్ కూడా ఇండియాపై ఆరోపణలు చేయడానికి రెడీ అవుతోంది. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే.. ఇదేదో కావాలని చేస్తున్న ప్రచారంలా కనిపిస్తోంది. భారత్‌ను టార్గెట్ చేస్తూ ఏదో కుట్ర పన్నుతున్నారనే అనుమానం వస్తుంది. ఖలిస్థాన్ అనుకూల ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్‌ను భారతీయ ఏజెంట్లు చంపారనే ఆరోపణ వ్యవహారంలో ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు కెనడా ప్రధాని ట్రూడో చాలా డ్రామా చేశాడు. సమాధానాలు వెతుక్కుంటూ.. తడబడుతూ.. మధ్య మధ్యలో చాలా గ్యాప్‌లు ఇచ్చిన ట్రూడో మాటతీరు చూస్తే, భారత్‌ను నిందించడానికి కష్టపడి కథలు అల్లినట్లు స్పష్టంగా అర్థమయ్యింది. అక్టోబర్ 16న, ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు కెనడా ప్రజాస్వామ్యంలో విదేశీ జోక్యం గురించి కెనడా ప్రధాని ట్రూడో దాదాపు 6 గంటల పాటు తన వాగ్మూలాన్ని ఇచ్చారు. ఇందులో భాగంగా.. నిజ్జర్ హత్య కేసులో భారత ఏజెన్సీ ప్రమేయానికి సంబంధించి తన వద్ద ఎలాంటి 'రుజువు చేసే సాక్ష్యం' లేదని వెల్లడించాడు. అయితే గత సంవత్సర మొదటి సారి చేసిన ఆరోపణల నాటికే తన వద్ద ఇంటెలిజెన్స్ రిపోర్ట్ ఉందని వెల్లడించిన ట్రూడో ఇప్పుడు మాట మార్చి.. భారత్‌తో కెనడా ఎలాంటి సాక్ష్యాధారాలను పంచుకోలేదని ఒప్పుకున్నాడు. కేవలం భారత్‌తో కలిసి పని చేయడానికి మాత్రమే ప్రయత్నించాననీ.. కానీ, భారత్ రుజువు కావాలని డిమాండ్ చేస్తూనే ఉందని వెల్లడించాడు. భారత్‌పై అనుమానానికి వివరణ ఇస్తూ.. "మీ భద్రతా ఏజెన్సీలోనే రుజువు ఉందనీ.. మీరే రుజువు కనిపెట్టాలని" భారత్‌తో చెప్పినట్లు ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు ట్రూడో వ్యాఖ్యానించారు. "కెనడా సార్వభౌమాధికారాన్ని భారత్ ఉల్లంఘించిందనీ.. కెనడా పౌరులకు ఉండే భావ ప్రకటన స్వేచ్ఛను నేరంగా చూపుతుందని" అవహేళనగా మాట్లాడారు. నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వం సాక్ష్యాన్ని చూపించమని అడగుతుంటే? కెనడాలోని భారత వేర్పాటువాదుల భావ ప్రకటనా స్వేచ్ఛను సమర్థిస్తూ ప్రధాని ట్రూడో విచిత్ర వాదన చేశారు. అయితే, ట్రూడో వాగ్మూలాన్ని బట్టి ఒకటి స్పష్టంగా అర్థమవుతుంది. నిజ్జర్ హత్యలో భారత ఏజెన్సీల పాత్ర ఉందన్న ఆరోపణలో ఎలాంటి సాక్ష్యాలు కెనడా దగ్గర లేవని గత ఏడాదిగా భారత్ చేస్తున్న వాదనలు నిజమని తేలింది. నిజానికి, కెనడాలో ప్రజల మద్దతును కోల్పోతున్న ట్రూడో.. తన రాజకీయ ప్రయోజనాల కోసం? పదే పదే కెనడా సార్వభౌత్వం అనే పదాన్ని వాడుతూనే ఉన్నారు. అలాగే, భారత్ కెనడా ప్రభుత్వాన్ని, కెనడీయన్లను అవమాన పరిచిందటూ వ్యాఖ్యానించారు. "కెనడా సార్వభౌమాధికారంలో భారత్ జోక్యం చేసుకొని, చాలా భయంకరమైన తప్పు చేసిందనీ.. కెనడా దానికి స్పందించాల్సిన అవసరం ఉందంటూ" రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఇక, గతేడాది అమెరికా కూడా అమెరికాలో నివశిస్తున్న సిక్కు వేర్పాటు వాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌ను హత్య చేయాలని భారత్ ఏజెన్సీ స్కెచ్ వేసిందని ఆరోపించింది. దీనిపై ఇప్పటికీ వాదోపవాదాలు జరుగుతూనే ఉన్నాయి. నిజానికి, కెనడా ఇంత దురుసుగా ప్రవర్తించడం వెనుక అమెరికా హస్తం ఉందనే అనుమానాలు కూడా లేకపోలేదు. ఒక విధంగా ఆలోచిస్తే.. కెనడాకు, భారత్‌కు మధ్య వివాదం రేగడానికి అమెరికానే కారణమనే వాదనలు గతంలోనే వినిపించాయి. కెనడాకు చెందిన సిక్కు వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య తర్వాత యునైటెడ్ స్టేట్స్‌లోని గూఢచారి సంస్థలు కెనడాకు సమాచారం అందించాయి. హత్యలో భారతదేశ ప్రమేయం ఉందని కెనడా నిర్ధారించుకుందని" పాశ్చాత్య మిత్రరాజ్యాల అధికారులు వెల్లడించినట్లు గతేడాది న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. అయితే, కెనడా "అత్యంత ఖచ్చితమైన గూఢచారాన్ని" అభివృద్ధి చేసుకొని, ఆ తర్వాతే ప్రధాని ట్రూడో, భారత్‌ను దోషిని చేసి మాట్లాడాడని కెనడా అధికారులు తెలిపారు. కానీ, కెనడాలోని యునైటెడ్ స్టేట్స్ రాయబారి డేవిడ్ కోహెన్ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో? నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందని ట్రూడో చేసిన బహిరంగ ఆరోపణ వెనుక "ఫైవ్ ఐస్ భాగస్వాముల మధ్య షేర్డ్ ఇంటెలిజెన్స్" ఉందని వెల్లడించారు. ఈ ఐదు దేశాల షేర్డ్ ఇంటెలిజెన్స్‌లో అమెరికా ప్రధాన హస్తంగా పనిచేస్తుంది. నిజానికి ఈ ఫైవ్ ఐస్ అలయెన్స్ అనేది ఒకటుందని బయట ప్రపంచానికి తెలియకపోవడం విశేషం. భారత్, కెనడాల మధ్య గతేడాది దౌత్యపరమైన ఉద్రిక్తతల తర్వాత మాత్రమే.. మొదటిసారిగా యునైటెడ్ స్టేట్స్ అధికారికంగా ఈ "ఫైవ్ ఐస్ భాగస్వాముల మధ్య ఉన్న షేర్డ్ ఇంటెలిజెన్స్" ఉందని ధృవీకరించింది. ఇదే నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ప్రమేయం గురించి కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడోకు తెలియజేసింది. తాజా వాగ్మూలంలో కూడా ప్రధాని ట్రూడో దీన్ని అంగీకరించారు. ఫైవ్ ఐస్ ఇంటిలిజెన్స్ ఇచ్చిన సమాచారంతోనే తాను భారత్‌ను అనుమానించినట్లు వెల్లడించారు. ఇక, ఈ ఆరోపణల నేపథ్యంలో.. గతేడాది సెప్టెంబర్ నెలలో, అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ జె. బ్లింకెన్ కెనడియన్ దర్యాప్తుకు సహకరించాలని భారతదేశానికి విజ్ఞప్తి చేశాడు.

# ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, ఫిర్యాదులను యంత్రాంగం దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 35 దరఖాస్తులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదు లను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతీ ఫిర్యాదును సమీక్షించడానికి ప్రత్యేకంగా ప్రతి కార్యాలయంలో అధికారికి బాధ్యత అప్పగించాలని సూచించారు. ప్రతి సోమవారం పిర్యాదుల దరఖాస్తులు పరిష్కారంపై పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందజేసే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని జియా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు వివిధ విభాగాలకు పంపించడం జరిగిందని, వాటిని పరిష్కరించడానికి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



**ప్రజావాణిలో సమస్య పరిష్కరించాలని వచ్చిన దరఖాస్తులు కొన్ని**

పరకాల మండలం పరకాల గ్రామానికి చెందిన మారేపల్లి సందీప్ కుమార్ తన తండ్రి మారేపల్లి రాజయ్య భూపాలపల్లి మండలంలోని జంగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్ ఏ పిడి గా విధులు నిర్వహిస్తూ 2.12. 2022 న మరణించారని ముగ్గురు కుమారులలో పెద్దవాడినైనందున సందీప్ కుమార్ కు కారుణ్య నియామకం క్రింద ఉద్యోగ అవకాశం కల్పించాలని దరఖాస్తు చేశామని కానీ తనకు పక్షవాతం రావడం వలన ఆరోగ్యం సహకరించక ఉద్యోగం చేయలేని పరిస్థితిలో ఉన్నానని కారుణ్య నియామకం క్రింద రణధీర్ కుమార్ కు ఉద్యోగ అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తగు చర్యలు నిమిత్తం జడ్పీ సీఈవోకు ఎండార్స్మెంట్ చేశారు. చిన్నకోడేపాక గ్రామం, కొత్తపల్లి ఘోరీ మండలానికి చెందిన సాధు భాగ్య తన భర్త 2.11. 1997న నక్సలైట్లు పేల్చిన బాంబుదాడిలో అక్కడికక్కడే మరణించారని, అప్పటి ప్రభుత్వం తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసిందని తన కొడుకుకు 1999లో కార్యాలయ సబార్డినేట్ ఉద్యోగం ఇచ్చారని, తదుపరి 1998 నుంచి 2022 సంవత్సరం వరకు ఇచ్చిన పెన్షన్ నిలుపుదల చేసారని తిరిగి పెన్షన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం డిఆర్డిఓ కు ఎండార్స్మెంట్ చేశారు. భూపాలపల్లి జిల్లా జయశంకర్ కాలనీవాసులు భూపాలపల్లి జయశంకర్ కాలనీ సమీపంలో ఉన్నటువంటి పేరడైజ్ బార్ అండ్ రెస్టారెంట్ వలన కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం ప్రియులు మద్యం సేవించి వాహనాల శబ్దాలతో పాటు మూత్ర విసర్జన చేయడం, వ్యర్థాలు రోడ్డుపై వేయటం, మద్యం సీసాలు పగలగొడుతూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని బారు పక్కన ఉన్నటువంటి రోడ్డు నుండి కాలనీ లోపలికి వెళ్లే క్రమంలో మహిళలు నడవడానికి కూడా అవకాశం ఇవ్వకుండా గుంపులు ఉండి రోడ్డుపై మద్యం సేవిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాత్రి వేళల్లో అల్లరి చేస్తున్నారని, కావున పేరడైజ్ బార్ అండ్ రెస్టారెంట్ ను జయశంకర్ కాలనీ మెయిన్ రోడ్డు నుంచి తొలగించి వేరే ప్రాంతాలకు తరలించాలని చేసిన దరఖాస్తు ను పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఆబ్కారీ అధికారికి ఎండార్స్మెంట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుమాముల మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**– రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే ధ్యేయం**

**– రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

**– ప్రతి బస్తా కొనుగోలు చేస్తాం.**

వరంగల్ జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ లోని ఏనుమాముల మార్కెట్ యార్డ్ లో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన సి సి ఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా లతో కలసి ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని దేశంలోనే మొదటగా ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని దృఢంగా నమ్మి దిగంత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, గిట్టుబాటు ధర, సబ్సిడీ మీద



విత్తనాల పంపిణీ, ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావడం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకొచ్చి గరిష్ఠ ధరను పొందాలని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఎనుమాముల మార్కెట్ కు వచ్చిన పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. తేమను దృష్టిలో ఉంచుకొని ధర నిర్ణయించడం జరుగుతున్నందున, తేమ వల్ల రైతులు నష్టపోకుండా పరిశీలించేందుకు కమిటీని వేయడం జరిగిందన్నారు. ప్రత్తి విక్రయించిన మూడు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంక్ అకౌంట్కు నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతుల సంక్షేమం కొరకు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతు రుణమాఫీ చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 27 కొనుగోలు కేంద్రాలను గుర్తించి మొదటి విడతలో 14 కేంద్రాలను వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ప్రారంభించుకుంటున్నామని, మిగిలిన నర్సంపేట నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాలను వారంలోగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సులోచన, పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతాకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, సిసిఐ జనరల్ మేనేజర్ అర్జున్ దుబే, మార్కెటింగ్ శాఖ జెడి శ్రీనివాస్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, సురేఖ, కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి ఇసుక రవాణా చేసే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): పరిమితికి మించి ఇసుక రవాణా చేసే వాహనాలు నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టీజీఎండిసి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశపు హాలులో రెవెన్యూ, పోలీస్, టిజి ఎండిసి, మైనింగ్, రవాణా, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, భూ గర్భ జలాలు తదితర శాఖల అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిమితికి మించి ఇసుక రవాణా చేయడం వల్ల రహదారులు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రమాదాల నియంత్రణకు నిరంతర పర్యవేక్షణ చేయాలని, అలాంటి వాహనాలకు జరిమానా విధించాలని ఆయన ఆదేశించారు. గతంలో ఇసుక తీయడానికి అనుమతి ఇచ్చిన అన్నారం, చిన కాళేశ్వరం ప్రాజెక్టుల్లో వర్షాలు, వరదలు వల్ల అనుమతి ఇచ్చిన మేరకు ఇసుక తీయలేకపోయారని తిరిగి అనుమతి ఇచ్చేందుకు టిజి ఎంఐడిసి ఎండి కి సిఫారసు చేయాలని సూచించారు. అధిక ఇసుకలోడుతో వెళ్తున్న వాహనాల నుండి ఇసుకను సంబంధిత మండల తహసీల్దార్ పర్యవేక్షణలో దిగుమతి



చేసి అట్టి ఇసుకను ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మైనింగ్ ఏడి జయరాజ్, టిజిఎండిసి పిఓ శ్రీరాములు, డిపిఓ నారాయణరావు, రావాణా శాఖ అధికారి సంధాని, కాటారం డిఎస్పి రామ్మోహన్ రావు, ఇరిగేషన్ డిఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక అధికారిగా టి. వెంకటేశ్వర్లు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): జిల్లా నూతన ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక అధికారి (ఈడి) గా బాధ్యతలు చేపట్టిన టి. వెంకటేశ్వర్లు సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# మల్లక్కపేటలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ సేవలు

**మారు మూల ప్రాంతాలకు పోస్ట్ బ్యాంక్ సేవలు**

**– పోస్ట్ పేమెంట్ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి**

**– ప్రవీణ్ ఐ పి పి బి, మేనేజర్ హన్మకొండ**

పరకాల, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): సోమవారం పరకాల మండలం మళ్ళక్కపేట గ్రామంలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ కేంద్రాన్ని ప్రవీణ్ ఐపిపిబి మేనేజర్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సముద్రాల లింగమూర్తి ఐపిపిబి రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్, అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ప్రవీణ్ ఐపిపిబి హన్మకొండ మేనేజర్ హాజరై మాట్లాడుతూ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా ఈ బ్యాంకు ఖాతా ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, ఈ ఖాతాను చాలా సులభతరంగా మన ఇంటి వద్దనే ఉండి ప్రతి ఒక్క లావాదేవీలను మన ఫోన్ లోనే నిర్వహణ జరిపించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా ఈ బ్యాంకులో అతి చిన్న ప్రీమియం తోటే ప్రమాద బీమా, మరియు జీవిత బీమాలు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ఉన్నాయని తెలియజేశారు, ఇందులో కేవలం 550 రూపాయలు, సంవత్సరానికి ఒకసారి చెల్లిస్తే 10 లక్షల



రూపాయల బీమా, మరియు 755 రూపాయలు చెల్లిస్తే 15 లక్షల రూపాయల బీమా మరియు ఇతర సౌకర్యాలు చిన్న మొత్తం తో అధిక లాభాలను పొందవచ్చని తెలియజేశారు. అదేవిధంగా ఈ గ్రామంలో ప్రతి గడపగడపకు ఈ బ్యాంకు సేవలను అందించడానికి బిజినెస్ కరస్పాండెంట్ మమత మీకు ఎప్పుడు అందుబాటులో ఉండి బ్యాంకు చేసే అన్ని సౌకర్యాలను మీకు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల బిజినెస్ కి రెస్పాండెంట్ కుమారస్వామి, ఆత్మకూర్ బీసీ కరస్పాండెంట్, మారపల్లి క్రాంతికుమార్, మరియు గ్రామ ప్రజలు అఖిల్, నగేష్, కిషోర్, రమేష్, శ్రీకాంత్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో పట్టుబడి చేసిన మద్యం ధ్వంసం



గరిడేపల్లి, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): సోమవారం రోజు గరిడేపల్లి పోలీసు స్టేషన్ నందు గత అసెంబ్లీ మరియు లోక్ సభ ఎన్నికలలో మొత్తం 48 కేస్ లలో పట్టుబడిన మద్యం మరియు నాటు సారాయి ని సూర్యపేట జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ అనుమతితో హుజూర్ నగర్ ఎక్సైజ్ యస్ ఐ వెన్నెల మరియు వారి సిబ్బంది మరియు గరిడేపల్లి యస్ ఐ నరేశ్ మరియు సిబ్బంది సమక్షంలో 111 లీటర్ల నాటుసారా, 185 లీటర్ల మద్యం ధ్వంసం చేయడం జరిగింది. ఈ ధ్వంస కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ ఐ వెన్నెల, గరిడేపల్లి యస్ ఐ నరేష్, ఎక్సైజ్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజన్ నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ పైన సమీక్షా సమావేశం





## జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి. మురళీధర్

మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): సోమవారం ఐడిఓసిలోని ప్రధాన సమావేశ మందిరం లో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళీధర్ మహబూబాబాద్ డివిజన్ పరిధిలోని వైద్యాధికారులకు, పల్లె దావఖాన వైద్యాధికారులకు మరియు ఎం.ఎల్. హెచ్ పి లకు జాతీయ కార్యక్రమాల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్యక్రమం అమలులో జిల్లా వెనుక బడి వుందని కార్యక్రమ అమలులో అలసత్వం వహించిన సిబ్బంది పైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. జిల్లాలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాలలో నమోదు చేయాలని, మొదటి రెండు పరీక్షలు వైద్యాధికారిచే, మూడు నాలుగు చెకప్ లు జిల్లాలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి పంపించాలని, గర్భిణీ స్త్రీలను పంపడానికి 102 వాహనంలో తీసుకువెళ్లాలని, తెలిపారు. సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయాలని, సిజేరియన్ ప్రసవాలను తగ్గించాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రపంచ అయోడిన్ లోపం రుగ్మతల నివారణ దినోత్సవం సందర్భంగా రానున్న వారం రోజులు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పల్లె దవాఖానలలో అయోడిన్ తో కూడిన ఉప్పును ఉపయోగించేలా ప్రజలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని, ఆరోగ్య సిబ్బంది అయోడిన్ టెస్ట్ కిట్స్ ద్వారా దుకాణాలు మరియు గృహ సందర్శన సమయంలో వారు వాడుతున్న ఉప్పును పరీక్షించడం చేయాలన్నారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ కమిటీలలో, విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే లలో అయోడైజ్డ్ ఉప్పు గురించి అవగాహన కల్పించాలని అన్నారు. అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్లను 30 సంవత్సరాల పైబడిన వారందరినీ స్క్రీనింగ్ చేయాలని, వ్యాధులను ముందస్తుగా గుర్తించి చికిత్స అందించాలని కోరారు. క్షయ వ్యాధిని సమీక్షిస్తూ రెండు వారాల నుంచి దగ్గు ఉన్నచో సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష చేయించుకోవాలని, ముందస్తుగా గుర్తిస్తే వ్యాధి తీవ్రత తగ్గుతుందని, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించాలని అన్నారు. కీటక జనత వ్యాధులైన మలేరియా, చికెన్ గునియా, డెంగు ఫైలేరియా, దోమల వల్ల వ్యాపిస్తాయని వాటిని అరికట్టడానికి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, డిప్యూటీ డెమో కె ప్రసాద్, కె.వి.రాజు, గీత, పురుషోత్తం, శారద హెల్త్ ఎడ్యుకేటర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిపిఓ రుక్మొద్దీన్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, రాజకుమార్ డిడిఎం పాల్గొన్నారు.

# డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి



హనుమకొండ, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హనుమకొండ నగరంలో నిర్వహించబడుతున్న డయాగ్నస్టిక్ సెంటర్ల, యజమాన్యాలు పేషంట్ల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసుకుంటూ దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ కు ప్రావిణ్యకు వినతిపత్రం అందజేశారు. డయాగ్నస్టిక్ సెంటర్లు మెడికల్ కౌన్సిల్ నియమ నిబంధనలు పాటించడం లేదని, ఫీజుల బస్సులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారే ఫీజులు వసూలు చేస్తూ, పేషెంట్లను దోచుకుంటూ, డయాగ్నస్టిక్ సెంటర్లకు పంపే డాక్టర్లకు ఆర్.ఎం.పి, పి.ఎం.పి లకు కమిషన్లను ఇస్తూ అవినీతిపరులను తయారు చేస్తున్నారు. స్కానింగ్ అయ్యే ఖర్చు కంటే అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని, కనీసం ఫీజుల వివరాలు కూడా నోటీసు బోర్డులో చేర్చలేదని, 5వేల రూపాయలు స్కానింగ్ పేరుతో వసూలు చేస్తూ, వెయ్యి రూపాయలు స్కానింగ్ ఖర్చు అయితే నాలుగు వేల రూపాయలు కమిషన్ల ఇస్తున్నారని, జిల్లా వైద్య అధికారులు పర్యవేక్షణ లేకపోవడం, వాళ్లపై చర్యలు తీసుకోకపోవడం వల్లే, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు, స్కానింగ్ సెంటర్లు కనీస ప్రమాణాలు పాటించడం లేదని, దోచుకునే సంస్థలకు కేంద్రాలుగా మారాయని, ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి, పేషెంట్లను దోచుకుంటున్న స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# చేపపిల్లల పంపిణీలో మత్స్యకారులకు అన్యాయం

**– ముదిరాజులకు పెద్దపీట వేస్తనంట్టివి కదా రేవంత్ రెడ్డి..!**

**– జంగిటీ శ్రీనివాస్ ముదిరాజ్ మత్స్యకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు**



సిద్దిపేట టౌన్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): ఈ ఏడాది చెరువులు, కుంటల్లో వేయడానికి గత ఏడాది ఇచ్చిన చేప పిల్లల సంఖ్యలో సగం మాత్రమే ఇస్తామని ప్రభుత్వం నిబంధన విధించి, ఆ ప్రకారంగానే చేప పిల్లలను సరఫరా చేయడం సమంజసం కాదని ముదిరాజ్ మత్స్యకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పడిగె ప్రశాంత్ లు పేర్కొన్నారు. ఈ విధంగా చేయడం వల్ల చేపల ద్వారా ఉపాధి పొందే ముదిరాజ్ సామాజికవర్గానికి నష్టం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి పునరాలోచన చేయాలని వారన్నారు. ఈ విషయంగా సోమవారం యంఎల్ఏ హరీష్ రావు గారి క్యాంఫ్ కార్యాలయంలో వారు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

గత ఏడాది చెరువులకు సరఫరా చేసిన చేప పిల్లల సంఖ్యలో సగం మాత్రమే ఈ ఏడాది సరఫరా చేస్తున్నారనే విషయం చాల వేదన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది చెరువులు, కుంటల్లో చేప పిల్లలను విడుదల చేసే విషయంగా రాష్ట్ర ఫిషరీస్ డైరెక్టర్ Memo No.CF-C/2/1/2024 DDIND, తేదీ 15.08.2024 జారీ చేసారని తెలిపారు. ఈ మెమో ప్రకారంగా రాష్ట్రంలో గత ఏడాది సరఫరా చేసిన చేప పిల్లల సంఖ్యలో ఈ ఏడాది 50 శాతం మాత్రమే సరఫరా చేయాలని ఆంక్షలు విధించారని చెప్పారు. దీని వల్ల గత ఏడాది లక్ష చేప పిల్లలు సరఫరా చేసిన చెరువులకు ఈ ఏడాది 50 వేల చేప పిల్లలను మాత్రమే మత్స్యశాఖ అధికారులు సరఫరా చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. గత ఏడాది కంటే ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తున్న ఈ ఏడాది వర్షాలు సరిగా కురవలేదంటూ ఫిషరీస్ డైరెక్టర్ తన మెమోలో సాకుగా చూపించి చేప పిల్లల సంఖ్యను సగానికి తగ్గించేయడం సమంజసం కాదని విమర్శించారు. దీని వల్ల ఈ ఏడాది చెరువుల్లో చేపల సంఖ్య సగానికి తగ్గి పోతుందని, ఈ చేపల వేటపై ఆధారపడి జీవించే ముదిరాజ్ కుటుంబాల ఆదాయం కూడా సగానికి తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఈ విధంగా చేప పిల్లల సంఖ్యను సగానికి తగ్గించేసి, ముదిరాజ్ కుటుంబాల ఆదాయాన్ని తగ్గించడం ముదిరాజుల భవిషత్తు దెబ్బ తింటుందని ఆందోళన వ్యక్తం చేసారు. అందుకే ఈ విషయంగా ముఖ్యమంత్రి కల్పించుకొని చెరువులు, కుంటలకు గత ఏడాది ఏ స్థాయిలో చేప పిల్లలను ఇచ్చారో, అదే స్థాయిలో ఈ ఏడాది కూడా చేప పిల్లలను సరఫరా చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, పడిగె ప్రశాంత్ లు కోరారు. తక్షణమే ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి పునరాలోచన చేసి గత ప్రభుత్వం మాదిరిగా చేపపిల్లల పంపిణీ చేపట్టకుంటే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబితా సవరణ నిర్వహణ

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి**






మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలన్నారు. ఉమ్మడి వరంగల్- ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల స్థానానికి 2730 దరఖాస్తులు వస్తే అన్ని పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆదేశించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని అన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. యువ ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజన్ అధికారులు ఎల్.అలివేలు,నరసింహ రావు, డిఆర్డీఓ. మధుసూదన్ రాజు, డి.డి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదా, డి.ఈ.ఓ రాజేశ్వర్ రావు, డి.వై.ఎస్.ఓ అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, తహసిల్దార్ లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 21 కోట్ల 56 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**– డిసెంబర్ 9 లోగా రైతులందరికీ రుణమాఫీ**

**– పొలం బాట కార్యక్రమంలో పొలాలకు రోడ్లు ఏర్పాటు**

**– రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**



ములుగు జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): ములుగు నియోజకవర్గంలో రోడ్లు మరమ్మతులు చేయవలసిన రోడ్లకు 21 కోట్ల 56 లక్షల సి ఆర్ ఆర్, ఎం.ఆర్ ఆర్ రూపాయలతో మంజూరు చేసి పనులను ప్రారంభించడం జరిగిందని, ఈ సంవత్సరం డిసెంబర్ 9 లోగా రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణాలన్నీ మాఫీ చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్ కలసి వెంకట పూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో కంప్యూటర్ ల్యాబ్, (సి ఎస్ ఆర్ నిధులు మౌరిటెక్ ఐటి సంస్థ సౌజన్యం) 10 కంప్యూటర్ల తొ ప్రారంభించారు. అనంతరం గోవిందరావుపేట, ఎస్ ఎస్ తాడ్వాయి మండలాల్లో 21 కోట్ల 56 లక్షల సి ఆర్ ఆర్, ఎం.ఆర్ ఆర్ రూపాయలతో 15 రహదారుల ప్రత్యేక మరమత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులు నూతన పరిజ్ఞాన విద్యను నేర్చుకోవడానికి ప్రయత్నించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతున్నదని, ములుగు జిల్లాలో 176 మందికి ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించడానికి అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని కులాల విద్యార్థినీ విద్యార్థులు ఒకే చోట విద్యను అభ్యసించడానికి ఇటీవల ఇంచర్ల గ్రామ సమీపంలో 125 కోట్ల రూపాయలతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. రైతులు ఇబ్బందులు గురికాకుండా పంట పొలాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతాలలో పాఠశాలల, ఆస్పత్రుల భవనాల నిర్మాణం కోసం అనుమతి ఇవ్వకపోవ దంతో నూతనంగా అటవీ ప్రాంతంలో కంటైనర్ పాఠశాలను, ఆసుపత్రి ని ఏర్పాటు చేశామని తెలిపారు. ములుగు నియోజకవర్గం 75 శాతం అటవీ ప్రాంతంతో కూడి ఉండడంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతున్నదని, దీనిపై తాను స్వయంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేశానని తెలిపారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా విద్య వైద్యం మెరుగుపరచడంతో పాటు రోడ్డు సౌకర్యాలకు ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రవర్తనను ఆధారంగా చేసుకుని విద్యార్థులు ముందుకు పోతారని ఉపాధ్యాయులు మంచి పరివర్తన కలిగి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. గోవిందరావుపేటలో కల్యాణ లక్ష్మి చెక్కులను 13 మంది లబ్దిదారులకు, తాడ్వాయి రైతు వేదికలో కల్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులను 35 మంది లబ్దిదారులకు మంత్రి సీతక్క చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో పంచాయితి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, డి ఈ ఓ పాణిని, మౌరిటెక్ ఐటి కంపని ప్రతినిధులు నందమోహన్, మనోజ్ కుమార్, హెడ్మాస్టర్ రాధిక, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు ఫరీద బేగం, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పొందిన లబ్దిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు, జిల్లా కలెక్టర్, సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సోమవారం, తొర్రూరు మండలం కంటాయిపాలెం, గ్రామంకు చెందిన కొండ భారతమ్మ, తన భూమి సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించవలసిందిగా దరఖాస్తు చేశారు. ఇనుగుర్తి మండల కేంద్రంకు చెందిన, బోయిన శంకరయ్య, తనకు పక్షవాతం వచ్చిందని సదరం సర్టిఫికెట్ ఇప్పించుటకు కోరియున్నారు. మహబూబాబాద్ పట్టణం కంకర బోర్డు, అహ్మదిబిన్ మహమ్మద్, నూతన పెన్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేశారు. నెల్లికుదురు మండలం, రావిరాల గ్రామం కు చెందిన, దొంగర శ్రీలత, తనకు బోధ కాలు ఉందని పెన్షన్ మంజూరికి దరఖాస్తు చేసుకున్నారు. ఇస్లావత్ తండాకు చెందిన, కిషన్, రుణమాఫీ పథకంలో తనకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేశారు. ఇలా రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, దివ్యాంగుల సంక్షేమ శాఖ, తదితర విభాగాలకు చెందిన (114 )దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు, దరఖాస్తులను సంబంధిత విభాగాల అధికారులకు పంపి పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించుటకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, ఏడి ఎస్ఎల్ఆర్ ఏ. నరసింహమూర్తి, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిప్యూటీ జడ్పీ సీఈవో నర్మద,డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఏఓ విజయనిర్మల, డీడీ గ్రౌండ్ వాటర్ సురేష్, ఈఈ ఆర్అండ్బి భీమ్లనాయక్, డిఇఓ రాజేశ్వర్,డివిఎచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఏడి హార్టికల్చర్ జి.మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్ లో పోలీస్ అమరవీరులకు ఘన నివాళి

మామునూరు, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా మామూనూరు నాలుగో బెటాలియన్ లోని పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల దినోత్సవం (ఫ్లాగ్ డే)ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన కమాండెంట్ అమరవీరుల స్తూపం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సాయుధ పోలీసులు 'శోక్ శ్రస్త్ ' చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు మనదేశంలో విధినిర్వహణలో మరణించిన 214 మంది పోలీస్ అమరవీరుల పేర్లను కమాండెంట్ బి. రామ్ ప్రకాష్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేసి అమరులైన పోలీస్ త్యాగాలు చిరస్మరణీయమని, విధి నిర్వహణలో ప్రజలను రక్షించేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టిన పోలీసుల త్యాగాలు నేటి పోలీసులకు స్ఫూర్తిదాయకం అన్నారు. అలాగే పోలీస్ అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాసరావు, వీరన్న, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సర్వర్, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్, కృష్ణ, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబుని కలిసిన కొత్తకోట సిద్దార్థ రెడ్డి



ఆత్మకూర్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దివంగత నేత కొత్తకోట దయాకర్ రెడ్డి తనయుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుని సోమవారం రోజు స్థానిక అమరావతి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వక కలిసి శాలువాతో సత్కరించారు. తెలంగాణ రాజకీయ పలు అంశాలపై చర్చించారు.

# మండల ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణ కమిటీ

**- శ్రీరంగాపురం పట్టణ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శుల ఎన్నిక**

**- మండల మీడియా కన్వీనర్ గా ఎన్ నాగేష్ ఏకగ్రీవ ఎన్నిక**



వనపర్తి జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): శ్రీరంగాపురం మండల కేంద్రంలో మండల ఎస్సీ ప్రదర్శన ఆధ్వర్యంలో జరిగినటువంటి సమావేశంలో జిల్లా ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ బి రమేష్ మాట్లాడుతూ మన కాలనీలో జరుగుతున్నటువంటి అన్యాయాలపై, కొంతమంది చేస్తున్నటువంటి దౌర్భాగ్యపు రాజకీయాల కు బలవుతున్నటువంటి మన కాలనీవాసులు అనుభవిస్తున్నటువంటి పరిస్థితుల్లో ఎలాంటి ప్రయోజనాలకు నోచుకోకుండా అమాయకత్వంలో కాలనీవాసులను ఉపయోగించుకుంటున్నారు. అంబేద్కర్ చెప్పిన విధంగా రాజకీయంగా ఎదగాలి, ఎవరి కి ఏ అవకాశం వస్తే ఆ అవకాశాన్ని వినియోగించుకొని రాజకీయంగా ఉన్నత పదవులు చేపడుతూ వెనుకబడిన వారిని ముందుకు నడిపించడానికి మన వంతు సహాయ పడాలని రాజ్యాంగ నిర్మాత చెప్పారు. కానీ ఇక్కడ కొంతమంది రాజకీయంగా ఎదగాలంటే అంబేద్కర్ సంఘాన్ని అడ్డం పెట్టుకుని వారి మనుగడను సాగిస్తున్నారు. ఇంకా ఎంతకాలం వీరి అరాచకాన్ని భరించాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ దీనికి అనుగుణంగా ఏదైనా ఒక సంఘం ఏర్పాటుచేసి కాలనీకి మంచి రోజులు తేవాలని ఆలోచనతో ఈ యొక్క ఎస్సీ ఫెడరేషన్ స్థాపించడం జరిగిందని జిల్లా ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ బహుజన రమేష్ మాట్లాడడం జరిగింది.ఎస్సీ ఫెడరేషన్ అనేది బి సి, ఎస్ సి, ఎస్ టి ల యొక్క సమస్యలపై పోరాడుతూ పనిచేస్తుందని, ఈ కమిటీ ఆధ్వర్యంలో నిర్ణయాలు తీసుకుని నిత్యం ప్రజా సమస్యల పైన పనిచేస్తుందని, ఫెడరేషన్ ద్వారా పనిచేయడం ద్వారా అధికారుల దగ్గరికి నేరుగా వెళ్లి మన గ్రామంలోని అన్ని వర్గాల వారి సమస్యలను తీసుకుపోవడానికి అవకాశం సుగమమవుతుందని ఎస్సీ ఫెడరేషన్ మండల కన్వీనర్ జె .పర్వతాలు తెలియజేశారు. ఫెడరేషన్ అనేది గ్రామాల్లోని ప్రతి సమస్య పైన పోరాడుతుందని తెలియజేస్తూ ఈ సమావేశం అనంతరం పట్టణ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.నూతనంగా శ్రీరంగాపురం పట్టణ ఎస్సీ ఫెడరేషన్ అధ్యక్షులు కె.రవికుమార్, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు- కె. పెద్ద రవి కుమార్, ప్రధాన కార్యదర్శిగా జె.లక్ష్మణ్, కార్యదర్శి- జె .సురేష్ కుమార్, కోశాధికారి-కె రవిశంకర్, కార్యవర్గ సభ్యులు -జె రాజు, జె.రవి, జె.రాముడు, జె.శ్రీకాంత్ , భగవంతు లను ఎన్నుకోవడం జరిగింది. ఎస్సీ ఫెడరేషన్ మండల మీడియా కన్వీనర్ గా ఎన్ నాగేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికైన నూతన కార్యవర్గానికి జిల్లా ఎస్సి ఫెడరేషన్ కన్వీనర్ బహుజన రమేష్ మరియు మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ జె. పర్వతాలు మరియు మండల సెక్టార్ కన్వీనర్ జే ఆశన్నలు నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సెక్టార్ కన్వీనర్ జె.ఆశన్న, యూత్ ఫెడరేషన్ కన్వీనర్ క్రేజీ వంశీ కుమార్ మరియు మండల యూత్ ఎస్సి ఫెడరేషన్ కన్వీనర్ బి సంపత్ కుమార్, మండల ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు ఎస్. చంద్రయ్య పాల్గొన్నారు.

# ఉచిత విద్యా, వైద్యం అందించడం ప్రభుత్వ లక్ష్యం





**- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నా రెడ్డి**

**- రికార్డులు నిర్వహణ పై అసంతృప్తి**

వనపర్తి జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచిత విద్యా,వైద్యం అందించాలన్న లక్ష్యంతో పాలనంది స్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నా రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో నూతన భారతీయ జన ఔషదీ కేంద్రంను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రైవేట్ కంపెనీల ధరల కన్నా సగం ధరలకే ఔషదాలను (మందులను) ఔషదీ కేంద్రాలలో లభిస్తాయన్నారు. ప్రజలు ఔషద కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నా రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. అవుట్ పేషంట్ వార్డు, టీబి, ఆరోగ్య శ్రీ, రెడ్ క్రాస్ సొసైటీ విభాగలలో హాజరు పట్టికలను పరిశీలించారు. రికార్డులు నిర్వహణ పై అసంతృప్తి వ్యక్తం చేసారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న ఉచిత పథకాల అమలు చేస్తున్న పథకాలు, వైద్య సేవలు అందిస్తున్న తీరుపై ఆరా తీసారు. ఆసుపత్రిలో, పరిసరాలలో శుభ్రత పాటించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నిబద్ధతతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి, ప్రజలకు వైద్య సేవలందించాలన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో కాంగ్రెస్ నాగరాజు నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మత్స్యకార కమిటీ జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, వెంకటేశ్వర్ రెడ్డి, రాగి వేణు కొండారెడ్డి, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాములు యాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి బాబా, జాన్, అబ్దుల్లా, సందీప్ సమద్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు చరణ్,ప్రభుత్వ ఆసుపత్రి ఏఓ శ్రీనివాసులు,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల ప్రకాష్ డిమాండ్**



పాలకవీడు, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): సోమవారం పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిందని అధికారులకు వచ్చి 11 నెలలు అవుతున్న ఇప్పటివరకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప రైతు రుణమాఫీ పేదలకు ఉచిత విద్యుత్తు పూర్తిగా అమలు కాలేదని మిగిలిన ఇచ్చిన హామీలపై కమిటీల పేరున కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రతి సందర్భంలో ముఖ్యమంత్రి మంత్రులు గత పాలకులపై విరుచుకుపడుతున్నారని వారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడం వల్లనే మీరు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తారని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పదేపదే వారిని బూచిగా చూపించి మీరు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడం దారుణమని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పుచేసి కెసిఆర్ పోయాడని ఆ అప్పులు వడ్డీలు కట్టడానికే ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇవన్నీ మీకు తెలవదా తెలిసిన తర్వాత కూడా ఇలాంటి హామీలు ఇచ్చారు ఎందుకు అమలు చేయడం లేదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ ప్రశ్నించారు. రైతు భరోసా కింద ఎకరానికి 15 ఇస్తామన్న ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందని ఆయన ప్రశ్నించారు ప్రతి పథకానికి కమిటీ పేరా కాలయాపన చేయడం ఆయన హితువు పలికారు కల్యాణ లక్ష్మి పథకంలో నూతనంగా వివాహన వారికి కల్యాణ లక్ష్మి పథకానికి అదనంగా తులం బంగారం ఇస్తామన్న మాట ఏమైందని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని ఇప్పటివరకు వాటి ఊసే ఎందుకు ఎత్తటం లేదని ఆయన ప్రశ్నించారు ఏది ఏమైనా గత పాలకులు ఇచ్చిన హామీలను విస్మరించడం వల్లనే మీరిచ్చిన హామీలను నమ్మటం వలనే ప్రజలు మీకు ఓట్లు వేసి గెలిపించాలని మీరు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే భవిష్యత్తులో మీకు అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య సిపిఎం మండల నాయకులు మాతంగి ఏసురత్నం పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి



వనపర్తి జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా తెలంగాణ రాష్ట్ర బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు బెల్లపు దుర్గారావు ఆదేశానుసారం సోమవారం రోజు తెలంగాణ రాష్ట్రంలో జీవో నెంబర్ 18 ద్వారా 10 అక్టోబర్ 2024 న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపడుతున్న సందర్భంలో కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇదే సందర్భంలో బీసీ కులాలకు స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు ఏ, బి, సి, డి, ఇ లుగా ఉప వర్గీకరణ కోరుతూ విజ్ఞాపన పత్రం జిల్లా కలెక్టర్ కు అందించడం జరిగింది. తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆదేశాలను అనుసరించి పైన విషయంలో తెలియజేసిన ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో 18 ద్వారా వెనుకబడిన తరగతుల కులగణన చేపడుతున్న నేపథ్యంలో నేడు రాష్ట్రంలో 130 బీసీ కులాల లో 120 కులాలు రాజకీయ నిరాదరణకు గురైనవి ఈ మౌన కులాల గోషకు లెక్కగట్టి ఏ, బి, సి, డి, ఇలుగా గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా చిన్న కులాలకు ప్రతినిత్యం కల్పించే విధంగా ఉప వర్గీకరణ చేసి రాజకీయ సామాజిక న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు కన్వీనర్ వన్నెం శంకర్ వనపర్తి నియోజకవర్గ కన్వీనర్ బి శేఖర్ బీసీ ఫెడరేషన్ సీనియర్ నాయకులు జింకల కృష్ణయ్య ముదిరాజు చెన్నూరు శ్రీనివాసు లు చారి ఏ రాజా వర్ధన్ గౌడ్ బి నాగరాజు ఆంజనేయులు బాలకృష్ణ శ్రీనివాసులు ఆంజనేయులు స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్ కర్మాగారంలో 39వ గనుల భద్రత వారోత్సవాలు



పాలకవీడు, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం భవానిపురం సున్నపురాయి గని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మగారంలో సమీకృత భద్రత సంస్కృతి ద్వారా హాని నివారణ అనే నినాదంతో తేదీ. 21. 10.2024 నుండి 26.10.2024 వరకు వారం రోజులపాటు నిర్వహించే 39వ గనుల భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని తేదీ. 21.10.2024 సోమవారం నాడు సంస్థ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్ శ్రీనివాసరాజు సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వరరావు సంయుక్తంగా జెండాను ఆవిష్కరించి భద్రత శపథం చేసి ఘనలు భద్రత వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సంవత్సరపు గనుల భద్రత నినాదం అయినా సమీకృత భద్రత సంస్కృతి ద్వారా హాని నివారణ గురించి వివరిస్తూ గని ప్రదేశాలలో వ్యక్తిగత భద్రత పరికరాలు ధరించటం తో పాటు అవగాహనతో కూడిన భద్రతా సంస్కృతిని అలపర్చుకోవటం ద్వారా భద్రత నియమాలను కలిసికట్టుగా పాటించి తద్వారా తమ కుటుంబాలకు మాత్రమే కాదు తమ సంస్థకు మరియు రాబోయే తరాల వారికి భద్రత కూడిన వాతావరణాన్ని అందించి హానికరమైన సంఘటనలను పూర్తి స్థాయిలో నివారించే విధంగా ఉండే పనుల జీవన విధానాలతో సమాజానికి పూర్తిగా మారాలని తెలియజేశారు ఇట్టి 39వ గనుల భద్రత వారోత్సవాలలో పాల్గొన్న కార్మికులందరికీ డెక్కన్ సిమెంట్ లిమిటెడ్ యాజమాన్యం వారి తరఫున స్వీట్లు పంపిణీ చేసి గని ప్రదేశాలలో అనునిత్యం అనుసరిస్తున్న పటిష్టతకై మరిన్ని భద్రతా కార్యక్రమాల కార్యచరణను రూపకల్పన చేశారు.

# 10శాతం భూములపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

**ప్రభుత్వ భూముల కబ్జాపై చర్యలు తీసుకోవాలి**

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి**



ఆత్మకూర్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని గత గ్రామపంచాయతీ ప్రభుత్వానికి ఇచ్చిన 10శాతం భూములను ప్లాట్ల రూపంలో ఇచ్చి ఇంటి నెంబర్లు ఇచ్చి మరియు హక్కుదారులుగా అసైన్మెంట్ పత్రాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ బినామీ వ్యక్తులపై చేయించడం జరిగింది. కోట్ల రూపాయలకు అవినీతి పాల్పడం జరిగింది. ఇట్టి విషయంపై విచారణ చేసి న్యాయం చేయాలని అవినీతి అక్రమాలపై 10శాతం ల్యాండ్లపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అదేవిధంగా సర్వేనెంబర్ 119/2 లో గల భూమిని 1988 సంవత్సరంలో గ్రామపంచాయతీ భూమిగా పరిగణించడం జరిగింది. ఇట్టి భూమిని అక్రమ దారులు కబ్జా చేసుకొని జరిగింది. కాబట్టి తక్షణమే ప్రభుత్వం అట్టి భూమిని మున్సిపల్ పరిధిలోకి తీసుకోవాలని ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ కి వినతి పత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ గంగాధర్,ఆత్మకూరు మండలం మైనార్టీ మండల అధ్యక్షులు రఫిక్, మండల నాయకులు మణి వర్ధన్ రెడ్డి, గడ్డం శ్రీకాంత్, నిరంజన్,రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**-జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**

**- పోలీసు త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది**

**- ఎస్పీ కిరణ్ ఖరే**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): ప్రజా సంరక్షణలో భాగంగా విధుల నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణియమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ ప్రధాన కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద, స్మృతి పరేడ్ లో భాగంగా కలెక్టర్, ఎస్పీ, ఓఎస్డీ బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పోలీసు అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ ప్రజా సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ అని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భంలోనూ పోలీసు వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 31 వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని ఇది అభినందనీయమని, అలాగే పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరఫున ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ అక్టోబర్ 21,1959 సంవత్సరంలో లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద మన పోలీసులు విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ అక్రమంగా దాడి చేసి 10 మంది పోలీసులను హతమార్చినట్లు తెలిపారు. అప్పటి నుంచి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డే ను ఘనంగా నిర్వహిస్తోందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివని, ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లిలో దశాబ్దాల క్రితం మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండేదని, జిల్లా పరిధిలో 18 మంది పోలీసులు సంఘవిద్రోహశక్తులతో పోరాడి చిరస్మరణీయులైన విషయం గుర్తు చేశారు. అలాగే పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో ఎస్పీ సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి అవసరాలైన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కి.శే సరళా దేవి లక్ష్మారెడ్డిల విగ్రహాల ఆవిష్కరణ



ఆత్మకూర్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా,ఆత్మకూరు మండలం, మూలమల్ల గ్రామంలో క్రీడాకారుల సౌకర్యం 50 లక్షల విలువచేసే ఒక ఎకరా స్థలాన్ని ఉచితంగా ఇవ్వడంతో పాటు 2.కోట్ల 97 లక్షల నిధులతో మినీ స్టేడియం నిర్మించేందుకు ముందుకొచ్చిన దేశాయి పద్మజ వెంకటేశ్వర రెడ్డి ఔదార్యాన్ని చాటుకున్నారు. మూలమల్ల గ్రామంలో క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దివంగత దేశాయ్ సరళాదేవి లక్ష్మారెడ్డి ల విగ్రహాలను రాష్ట్ర అడ్వకేట్ మాజీ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు గ్రామీణ ప్రాంతాలకే పరిమితం కాకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు త్వరలోనే మినీ స్టేడియం నిర్మాణం చేపడుతామని దేశాయ్ లక్ష్మారెడ్డి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే వారని ప్రభుత్వ పాఠశాల గ్రామపంచాయతీ ఇతర వాటికి ఉచితంగా స్థలాన్నిఇవ్వడం జరిగింది హైదరాబాదు నుండి జూరాల వెళ్లే బస్సును మూలమల్ల మీదుగా జూరాల ప్రాజెక్టుకు వెళ్లేలా ఆర్టీసీ బస్సును వేయించారు. సరళ దేవి మాట్లాడుతూ ఫీడ్ ఆఫ్ ప్రాంగణాన్ని చుట్టుపక్కల గ్రామాల క్రీడాకారులు యువకులు ఉపయోగించుకొని తమ క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. తమ గ్రామంలో తండ్రికి సహకరించిన ప్రతి ఒక్కరికి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు వచ్చిన ప్రతి ఒక్కరికి భోజనం వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు గ్రామ యూత్ క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం



**– విశ్రాంతి లేని ఉద్యోగి పోలీస్**

**– జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

జనగామ జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ జనగామ డిసిపి, స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట,జనగామ ఏసిపి లు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసి అమరులైన పోలీస్ లను గుర్తు చేసుకుంటూ ఈరోజు జరిగిన పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ లో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్, డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ లు, సీఐ, ఎస్. ఐ లు అమరులైన పోలీసులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలీసుల సేవలను స్మరించుకున్నారు. ప్రజల రక్షణలో పోలీస్ సేవలు కీలకమని వారి సేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ – పబ్బాల్ని కూడా త్యజించి పోలీసులు ప్రజల కోసం పని చేస్తుంటారన్నారు. విధి నిర్వహణ లో అంతర్గత భద్రతను కాపాడే పనిలో ప్రజల కోసం ప్రాణాలని పణంగా పెట్టి మరణించిన పోలీస్ వారిని స్మరించుకోవడం మన కర్తవ్యమన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేమని ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే అన్నారు. పనిగంటలతో పని లేకుండా అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులు ముందుంటారన్నారు. శాంతిభద్రతలను అదుపులో పెడుతూ నేరగాళ్ళను నియంత్రిస్తూ ప్రతీ రోజు ఒక చాలెంజ్ తో పోలీస్ యంత్రాంగం పని చేస్తుందన్నారు. ఎన్నికలు జరిగిన సమయంలో జిల్లాలో ఎలాంటి అవాంచనియ సంఘటనలు జరగకుండా అలాగే అకాల వర్షాల వల్ల ఏర్పడిన ఇబ్బందులను తొలిగించడంలో , జిల్లా లో క్రైమ్ రేట్ తగ్గించడం లో ఇలా ప్రతీ సంఘటన లో ఎంతో బాధ్యతయుతంగా వ్యవహరిస్తున్న జిల్లా లోని ప్రతీ ఒక్క పోలీస్ అధికారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



హనుమకొండ జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 241మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద, ప్రావీణ్య, కర్నల్ రవికుమార్ రవి,డిసిపిలు షేక్, సలీమా రవీందర్ తో పాటు అదనపు ఏ.సి.పిలు, ఏ.సి.పిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్. ఐలు పోలీస్ . అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు ‘శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నిత్, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం:

జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసులు అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు పాల్గోని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.

# ప్రజావాణి దరఖాస్తుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి

**– జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**



జనగామ జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తు లను పరిష్కరించడానికి వివిధ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరెట్ లోని కాన్ఫురెన్స్ హల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్ లతో కలిసి కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వివిధ రకాల వినతులను తెలుసుకొని సత్వర పరిష్కారానికై సంబంధిత అధికారులకు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకొని వస్తారని వారి వినతుల ను వీలైనంత త్వరగా అధికారులు పరిష్కారించాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతీ శాఖ వారీగా అలాగే మండలాల వారీగా జిల్లా అధికారులను, తహసీల్దార్ లను

ఎన్ని దరఖాస్తు లు పెండింగ్ ఉన్నాయి, అందుకు గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఎల్, ఆర్. ఎస్ దరఖాస్తు ల గురించి తహసీల్దార్ లతో వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్, పంచాయతీ సెక్రటరీ లతో కో ఆర్డినేట్ చేసుకొని మొదటి ప్రాధాన్యత పని గా ఎల్, ఆర్. ఎస్ దరఖాస్తు లను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి 40 దరఖాస్తులు రాగ అందులో కొన్ని వినతుల వివరాలు ఇలా ఉన్నాయి.

1) జనగాం మండలం, పెంబర్తి గ్రామానికి చెందిన నిడిగొండ లక్ష్మి నర్సమ్మ తన ప్రస్తుత వయస్సు 74 సంవత్సరాలు అని కానీ ఆధార్ కార్డులో తన వయస్సు తక్కువగా పడిందని అందువలన పెన్షన్ రావడం లేదు అలాగే రేషన్ కార్డు కూడా లేదని, ఆమె భర్త, కొడుకు మరణించారని జీవన భృతి లాగా పించన్ మంజూరు చేసి, రేషన్ కార్డు ఇప్పించాలని కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించింది

2) నర్మెట్ట గ్రామానికి చెందిన బిట్ల జ్యోతి వంశ పారంపర్యంగా వస్తున్న 1.23 గుంటల వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటున్నారని దీనిలో కొంత విస్తీర్ణం తక్కువ రావడం తో మండల సర్వేయర్ కి 16-10-2023 న అర్జీ పెట్టుకున్నామని ఆ అర్జీనీ స్వీకరించి సర్వే అధికారులు 20-06-2024 న మొదటి దశ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి లాండ్ మార్క్ తీసుకున్నారని తెలిపారు.

అనంతరం రెండు సార్లు సర్వే నోటీసులు ఇచ్చి, సర్వే హద్దులు చూపించుటకు రాలేదని..వెంటనే భూమి సర్వే చేసి హద్దులు చూపించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.

3) బచ్చన్నపేట మండలం ఇటికాలపల్లి కి చెందిన బైరాగోని ఓజాలు ఇటికాలపల్లి గ్రామ పరిధిలో నాలుగు సర్వే నెంబర్లలో 7.09 గుంటల వ్యవసాయ భూమి ఉందని పూర్వీకుల నుండి వస్తున్న ఈ భూమిలో కాస్తు లో కూడా ఉన్నానని 2010-11 పట్టాదారుని పహాని ప్రకారం పాత పాసుపుస్తకాలు ఉన్నాయని మోక విచారణ జరిపి కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించగలారని దరఖాస్తు చేసుకున్నాడు

4) జనగాం కి చెందిన పి. రామకృష్ణ రెండు సంవత్సరాల క్రితం తనకు ట్రై సైకిల్ మంజూరు అయినదని ప్రస్తుతం ఆ ట్రై సైకిల్ పాడవడం తో బయటకి వెళ్ళడానికి చాలా ఇబ్బందిగా ఉందని తెలియజేస్తూ కొత్త ట్రై సైకిల్ ఇప్పించగలరని కలెక్టర్ ను కోరారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ లు కొమురయ్య,వెంకన్న, కలెక్టరెట్ ఏఓ, వివిధ శాఖలకి చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించేదుకు ప్రతి సోమవారంప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది . ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణ వేణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డిలు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించడమైనది. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 118 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఎక్కువగా రెవెన్యూ శాఖ కి సంబంధించి భూ సంబంధిత సమస్యల పై 62 దరఖాస్తులు రాగా, జిల్లా వ్యవసాయ శాఖకి 9, జిల్లా ఉపాది కల్పన శాఖకి 6 చొప్పున దరఖాస్తులు రాగా మిగతావి వివిధ శాఖలకి సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులకి ఎండార్స్ చేస్తూ త్వరగా గర్జన పరిష్కరించాలని పరిష్కరించలేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించలేమనే విషయాన్ని సంబంధిత దరఖాస్తుదారునికి తెలియజేయాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ప్రజావాణి వరంగల్ తాసిల్దార్ ఇక్బాల్, ఖిలా వరంగల్ తాసిల్దార్ నాగేశ్వర్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పుష్పలత, తదితర జిల్లా అధికారులు ,ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు

# గీత కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు

**రాష్ట్ర మంత్రి కొండ సురేఖ**



వరంగల్ జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): కల్లుగీత కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు అందిస్తున్నామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీమతి కొండా సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తో కలిసి గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు.హొ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కులవృత్తులకు అన్ని విధాలా చేయూత అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. కల్లు గీత కార్మికుల ప్రాణాలకు ప్రజా ప్రభుత్వ అభయ హస్తం కాటమయ్య రక్షణ కవచమని ఆయన అన్నారు. కల్లు గీత కార్మికుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, ఇక నుంచి కార్మికుడు చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక కిట్లను తయారు చేసిందని, కాటమయ్య రక్షణ కవచం పేరిట 6 పరికరాలున్న కిట్‌ను సిద్ధం చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 10 వేల మంది గీత కార్మికులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నామని, వరంగల్ జిల్లాలో 55 లక్షల రూపాయల వ్యయంతో 550 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తున్నట్లు, అందులో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 116 లబ్ధిదారులకు నేడు భద్రత కిట్లను పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 25 వేల రూపాయలు, ప్రమాదం జరిగితే 15 వేల రూపాయలు పరిహారం, ప్రమాదానికి గురై మరణించిన గీత కార్మికులకు రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతకుముందు గీత కార్మికుడు ప్రయోగాత్మకంగా కాటమయ్యా భద్రత కిట్ ధరించి చెట్టు ఎక్కిన తీరును మంత్రి, కలెక్టర్ లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతాకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పాలత, జిల్లా ఆబ్కారీ అధికారి చంద్రశేఖర్, గౌడ సంఘ నాయకులు నర్సయ్య, శ్రీనివాస్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలోని దరఖాస్తును పరిశీలించి, పరిష్కరించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పై ఆర్ ఓ అడ్డు కూలీల ఏరియాలో సింగరేణి సంస్థ భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేసి, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిని తొలగించాల్సిందిగా బానోత్ హరి చేసిన దరఖాస్తును పరిశీలించి, తగు చర్యలు నిమిత్తమై మున్సిపల్ కమిషనర్ కొత్తగూడెం కు ఎండార్స్ చేశారు. లక్ష్మీదేవి పల్లి మండలం హార్య తండా గ్రామం లో నివసిస్తున్న జాటోత్ సామకు w/o శ్రీను సర్వేనెంబర్ 123 /ష లో గల తన సొంత స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టే క్రమంలో అదే గ్రామానికి చెందిన మీరా రాజా మరియు అజ్మీర రవి అనేవారు ఆ ఇంటి స్థలం మీద నకిలీ దస్తావైజులు సృష్టించి, ఇంటి నిర్మాణాన్ని దాడి చేసి అడ్డుకుంటున్నారని, చంపుతామని బెదిరిస్తున్నారని తగిన న్యాయం చేయవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి లక్ష్మీదేవిపల్లి తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం సత్యనారాయణపురం గ్రామంలో నివసిస్తున్న చీమల లావణ్య D/o రాములు బిఎస్సి నర్సింగ్ పూర్తి చేసి ఉన్నానని, తాను ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకుని, భర్త నుంచి విడిపోయి ఒంటరి మహిళగా జీవనం సాగిస్తున్నానని,ఇద్దరు పిల్లలతోజీవన్ జీవనం సాగించడం కష్టత రంగా మారినందువల్ల జిల్లా పరిధిలో వైద్య శాఖలో ఉపాధి కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి జిల్లా వైద్య శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.లక్ష్మీదేవి పల్లి మండలం మాదిగప్రోలు గ్రామంలో నివసిస్తున్న చీమల విజయ తన భర్త అనారోగ్య కారణంగా ఏడు సంవత్సరాల క్రితం మరణించాడని, తన కుమారులు ఎవరు పట్టించు కోవట్లేదు అని, అనారోగ్య కారణం చేత కూలి పని చేసుకోలేని స్థితిలో ఉన్నానని, వితంతు పెన్షన్ కు పలుమార్లు దరఖాస్తు చేసిన మంజూరు కాలేదని, తన వితంతు పింఛన్ మందులు చేయవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కు ఎండార్స్ చేయడం జరిగింది.ఇల్లందు ఇందిరా నగర్ వాసి 2020 సంవత్సరంలో రోడ్డు ప్రమాదంలో ఎడమ చేయి పూర్తిగా కోల్పోయానని, కుటుంబ పోషణ కొరకు ఏదైనా చిన్న ఉపాధి అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారి కి ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం





ఆత్మకూర్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు ఆత్మకూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు జరిగాయి.

వేడుకల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మరియు పారామెడికల్ కళాశాల విద్యార్థులతో కలిసి ఆత్మకూరు పట్టణ కేంద్రంలో జూరాల ఎక్స్ రోడ్ నుంచి మూలమల్ల ఎక్స్ రోడ్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి జోహార్లను అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్, ఏఎస్ఐ బీచ్పల్లి, హెడ్ కానిస్టేబుల్ బాలేశ్వర్ రెడ్డి, గుప్త, మునేశ్వర్ రెడ్డి, వెంకటన్న గౌడ్, పోలీస్ కానిస్టేబుల్స్ ఫయాజ్, రాజేందర్, యుగేందర్, క్రాంతి, సురేందర్, రాములు, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేద్దాం

**ప్రభుత్వ కళాశాలలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ**




ఆత్మకూర్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): హైదరాబాదులో అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరగబోయే పి డి ఎస్ యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 50 వసంతాల స్వర్ణోత్సవ సభ వాల్పోస్టర్ను వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వా డిగ్రీ కళాశాల మరియు జూనియర్ కళాశాలలో వాల్పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 78 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో పేదలకు ఉచిత నాణ్యమైన కామన్ విద్యా విధానాన్ని అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలో పాలకులు హై స్కూల్ నుండి యూనివర్సిటీల స్థాయి వరకు విద్యను ప్రైవేట్ కార్పొరేట్ సామ్రాజ్యవాద పెట్టుబడిదారులకు కట్టబెట్టడం వల్ల విద్యారంగం నేడు పూర్తి వ్యాపారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 50 ఏళ్ల నుండి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల హక్కుల కోసం శాస్త్రీయ విద్య సమసమాజ స్థాపన ధ్యేయంగా పిడిఎస్యుగా ఉద్యమిస్తుందని ఆయన అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మోహిన్, ఆలీ, సందీప్, ఉషారాణి, రేవతి, వరలక్ష్మీ, మాధురి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవలేనిది

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం వీరులకు వందనం.. అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులు



దేవరకద్ర, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): పోలీసుల అమరవీరుల త్యాగాలు ఏనాటికి మరువలేనివని మండలం ఎస్సై శేఖర్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడు పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి విగ్రహానికి జలనివాసం

## – వెంకటాపురం చంద్రశేఖర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు



ఆత్మకూర్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా అభయ ఆంజనేయస్వామి విగ్రహాన్నికి జల నివాస కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నియానిష్టాలతో వేదమంత్రాలతో ప్రత్యేక పూజలతో నిర్వహించారు. శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకటాపురం చంద్రశేఖర్ రెడ్డి వందనమ్మ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు బంగారు శ్రీనివాసులు, శ్రీనివాసు శెట్టి,ఆలయ అర్చకులు వెంకట్రావు, బంగారుసత్యం, బంగారు భాస్కర్, శివశంకర్, శివానందరెడ్డి,%ఎ%జి వెంకటేష్, మచ్చేందర్ గౌడ్, నారాయణ రెడ్డి, బోయ మాసన్, వాసారెడ్డి, హుజూర్ రాముల, శ్రీనివాసరెడ్డి, మనోహర్, రాజన్న, సాయన్న, జగన్మోహన్, వడ్ల సత్యనారాయణ, గొల్ల రామకృష్ణ, బోయ శివ, అశోక్ నంద గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులను ప్రోత్సహించాలి

## – పాల సేకరణ, సస్యరక్షణ ప్రాముఖ్యత అభివృద్ధి చేయాలి
## – 56 సంఘం శాఖలతో 8.50 లక్షల లీటర్ల పాల సేకరణ



నేరేడుచర్ల, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో56 సంఘం డైరీ లద్వారా 8.50 లక్షల లీటర్ల పాల సేకరణ చేస్తున్నట్లు సంఘం డైరీ రీజినల్ మేనేజర్ ఆదినారాయణ తెలిపారు. ఆయన సోమవారం నేరేడుచర్ల లో సంఘం పాల కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఈ పాల కేంద్రం ద్వారా నేరడుచర్ల, దామరచర్ల, పాలకీడు, గరిడేపల్లి, మిర్యాలగూడ మండలాల రైతుల నుండి పాలను సేకరించనునట్లు తెలిపారు, ప్రజలకు గేదెలు ఆవులు పై సస్యరక్షణ ప్రాముఖ్యత అభివృద్ధి చేయాలి తాము సేకరించిన పాల నుండి 60 రకాల పదార్థాలను తయారు చేయనున్నట్లు, వీటిలో ఏడు రకాల పాల ప్యాకెట్లను తయారుచేసి విక్రయించనున్నట్లు పేర్కొన్నారు, పాల నుండి కలాకండ్, దూద్ పేడ్, బాసంతి, సబ్జాలసి, తదితర పాలతో తయారు చేసే పదార్థాలను తయారు చేస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ ఏ.కళాశేఖర్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్తలు రాచకొండ రామచంద్రరావు, రాచకొండ నాగ మాధవరావు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికుల సమ్మెకు సిపిఐ, ఏఐటీయూసీ మద్దతు




వనపర్తి జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): వనపర్తి మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా సోమవారం 9 నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని నిరవధిక సమ్మె చేస్తున్న మున్సిపల్ సానిటేషన్, తదితర విభాగాల కార్మికులకు సిపిఐ, ఏఐటీయూసీ నేతలు మద్దతు పలికారు. సిపిఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్, ఏఐటియుసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడారు. 9 నెలలు జీతాలు లేకుండా కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. ప్రతి నెల గడిచేందుకు నిత్యవసరాలు, ఆరోగ్యం, పిల్లల చదువులు తదితరఅవసరాలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ప్రతినెల 1వ తేదీన్నే వేతనాలు చెల్లించాలన్నారు.9 నెలలుగా జీతం అందకపోవడంపై సమ్మె చేస్తున్న 17 మంది కార్మికుల మధ్య చీలిక తేవటం సరికాదన్నారు. వెంటనే జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.వారి పోరాటానికి చివరి వరకు అండగా ఉంటామన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీరామ్,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా రక్తదాన శిబిరం





## – పాల్గొన్న హాస్టల్ యూనియన్ సభ్యులు

హన్మకొండ, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హనుమకొండ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో హన్మకొండ, భీమారంలోని శుభం ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రవేట్ హాస్టల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏరుకొండ పవన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా దాదాపు 25 మంది హాస్టల్ అసోసియేషన్ సభ్యులు రక్త దానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, హన్మకొండ సీఐ సతీష్ కుమార్ , ఎస్సై పరశురాములు, సతీష్, గొర్రె కృష్ణ, వెంకటేష్, మున్నా, వేణు, సుమన్, ప్రసాద్, శరత్, మహేష్, సుజిత్, దేవేందర్ , రాజు ఈ యొక్క రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

# స్థానికులకు ఉద్యోగాల మాట ఉత్తిమాటేనా

## – సంవత్సరాలుగా స్థానికులను మోసం చేస్తున్న డెక్కన్
## – కర్మాగారంతో జాబులోస్తాయనుకున్న నిరుద్యోగులకు నిరాశే
## – స్థానికులు రోజువారీ కూలీలకే పరిమితమా...?
## – గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి మధు నాయక్



పాలకవీడు, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): స్థానికులకు ఉద్యోగాలు కల్పించకుండా కాలం వెళ్ళదిస్తు, మండల ప్రజలను మోసం చేస్తూ, పాలకవీడు మండల పరిధిలో ఉన్నటువంటి డెక్కన్ సిమెంట్ ను వెంటనే మూసివేయాలని గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి మధు నాయక్ కోరారు.ఆయన మాట్లాడుతూ దక్కన్ సిమెంట్ సంస్థ స్థాపించి 34 సంవత్సరాలు అవుతున్న కూడా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా స్థానికేతరులకు ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నారనీ అని అదేవిధంగా కాంట్రాక్టర్లు ఉన్నవారికి తప్ప వేరే వాళ్లకు కొత్త వాళ్లకు కాంట్రాక్టర్లు ఇవ్వడం లేదని అన్నారు. గత రెండు సార్లు పబ్లిక్ ఇయర్ రింగ్ నిర్వహించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ప్రజలకు మాయ మాటలు చెప్పి డెక్కన్ సిమెంట్ వారు మోసం చేశారని అన్నారు. రూల్స్ ప్రకారము స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు కల్పించాలన్నారు. దక్కన్ సిమెంట్ ప్రక్కనే ఉన్నటువంటి కల్మెట్ తండకు ఎటువంటి ఉపాధి కల్పించకుండా మోసం చేస్తుందన్నారు. ఈ మోసాన్ని త్వరలో కార్యచరణ రూపొందిస్తామని స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్టు సమస్త వారు గ్రామాలలో సిసి రోడ్లు కాదు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని డెక్కన్ సిమెంట్ పెన్నా సిమెంట్ లో వచ్చే పొగ మంచు పొగ వాయు ద్వారా చుట్టూ ప్రక్కల ప్రాంతాలైనటువంటి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అనారోగ్యానికి గురి అవుతున్నారని దక్కన్ సిమెంట్ వారు గిరిజన రైతుల భూములను కబ్జా చేస్తున్నారని త్వరలో కలెక్టర్కి వినతి పత్రం అందజేస్తున్నట్లు తెలిపారు. వెంటనే డెక్కన్ సిమెంట్ సీజీఎం నాగమల్లేశ్వరరావు ఆ పదవికి రాజీనామా చేయాలని అన్నారు. స్థానిక వనరులను వాడుకుంటూ కంపెనీ దారులు లబ్ది పొందుతున్నారు తప్ప స్థానికులకు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు మీ రోడ్లు మీ పనికిరానివి ఎందుకు అన్నారు మీకు దమ్ముంటే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని అన్నారు. ఈ ఫ్యాక్టరీల వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఫ్యాక్టరీ నుంచి కాలుష్యం వల్ల అనేకమంది వ్యాధులకు గురవుతున్నారని పంట పొలాలు నాశనం అవుతున్నాయని త్వరలో కాలుష్యం నియంత్రి మండల చైర్మన్ కు కలిసి వినతి పత్రం అందజేస్తున్నట్లు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేనియెడల స్థానికులతో కలిసి హక్కులకై పోరాడుతామని హెచ్చరించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలి

## – జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ లోకల్ బాడి సంపత్ రావ్



ములుగు జిల్లా, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి తో కలసి ఇంచార్జి అదనపు కలెక్టర్ సంపత్ రావ్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి పుర్తిసమచారంతో వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (42) దరఖాస్తులు రాగా, అందులో (16) రెవెన్యూ శాఖ, ఉద్యోగం కోసం (6), డబుల్ బెడ్ రూం ఇడ్ల కోసం (5),ఇతర శాఖలకు చెందినవి(15) ఉన్నాయి. స్వీకరించినవాటిని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు జిల్లా వైద్య అధికారి అప్పయ్య, డి సి ఓ సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా పశు వైద్యశాల అధికారి కొమురయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాష్, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, యస్ సి కార్పొరేషన్ అధికారి, తూల రవి, బి. సి వెల్ఫర్ అధికారి, సి హెచ్. రవీందర్ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వే అధికారి, రాజనర్సయ్య, జిల్లా ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీని గ్రామస్తుల సమక్షంలో ఏర్పాటు చేయాలి



మక్తల్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని నర్వ మండలం లంకాల గ్రామానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీని ప్రభుత్వ ఆదేశానుసారం అధికారులు గ్రామంలో దండోరా వేయించి గ్రామ ప్రజలు మరియు అధికారుల సమక్షంలో చర్చించి చేయవలసిన కమిటీని గ్రామస్తులకు ఎలాంటి సమాచారం లేకుండానే కమిటీ వేసి అధికారులకు సమర్పించిన విషయం తెలుసుకొని సోమవారం రోజు ఎంపిడిఓ కి విన్నవించడం జరిగింది. దీని పై విచారణ జరిపి ఎలాంటి సమాచారం లేకుండా వేసిన కమిటీని రద్దు చేసి మళ్ళీ అధికారుల సమక్షంలో గ్రామంలో దండోరా వేయించి గ్రామ ప్రజలు మరియు అధికారుల సమక్షంలో కొత్త కమిటీ వేయాలని వినతి పత్రం ఇచ్చి ఎంపిడిఓ ని కోరారు. ఇట్టి కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాదక్షులు వావిళ్ల రవి కుమార్ రెడ్డి, బీజేపీ మండల నాయకులు విజయ్ రామ్, బీజేపీ సీనియర్ నాయకులు జే. బాలస్వామి, చాకలి హన్మంతు, బూత్ అధ్యక్షులు అయ్యప్ప స్వామి, సభ్యత్వ నమోదు గ్రామ కో – కన్వీనర్ వై. చిన్న, జే.శ్రీనివాసులు, చిన్న నర్సింలు, శేఖర్ తదితరుల పాల్గొన్నారు.

# తపస్ ధర్మగ్రహ పోస్టర్ ఆవిష్కరించిన ఎంఈఓ




ఆత్మకూర్, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): నవంబర్ 23న చలో ఇందిరాపార్క్ డిఏపిఆర్సి పెండింగ్ బిల్లుల తక్షణమే పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ ధర్మ గ్రహ దీక్ష కార్యక్రమాన్ని సంబంధించిన వాల్ పోస్టర్ను వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఆత్మకూర్ మండల విద్యాధికారి కొండాపురం బాలరాజు చేతుల మీదుగా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్సిఎస్ ని వెంటనే అమలు చేయాలని అన్ని రకాల పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో అమరచింత ఎంఈఓ భాస్కర్ సింగ్, ఆరేపల్లి గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, తపస్ సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, భాస్కర్, వెంకటేశ్వర రెడ్డి, మల్లేష్ యాదవ్, శాంతన్న, నాగరాజు, అమరచింత కార్యదర్శి ఒగ్గు రమేష్, ఆత్మకూర్ అధ్యక్ష కార్యదర్శులు ఒగ్గు ఉమశంకర్, టి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్టడీ సర్కిల్ ఏర్పాటు ఉపసంహరించుకోవాలి



హనుమకొండ, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): బాలసముద్రం ఎస్సీ సంక్షేమ బాలికల కాలేజీ హాస్టల్ ఎదురుగా గిరిజన బాలుర స్టడీ సర్కిల్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ )జిల్లా కార్యదర్శి డి.తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాలేజీ విద్యార్థుల హాస్టల్ ఎదురుగా స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం వల్ల మానసికమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, అమ్మాయిల హాస్టల్ ఎదురుగా కనీసం 20 మీటర్ల దూరం కూడా ఉండదని, ప్రహరీ గోడ తప్ప ఇతర సెక్యూరిటీ ఏమీలేదని, దీంతో ఈ బాలికలకు బాలుర తో అనేక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే, విద్యార్థినీలు, యువతులపై ప్రేమ పేరుతో జరుగుతున్న అఘాయిత్యాల వల్ల రాష్ట్రంలో అనేక చోట్ల విద్యార్థినిలకు రక్షణా లేకుండా పోయిందని, అలాగే అమ్మాయిల హాస్టల్ ఎదురుగా అబ్బాయిల హాస్టల్ పెట్టడం వల్ల, అనేక ఇబ్బందులకు అవకాశం ఉంటుందని, స్టడీ సర్కిల్ ను ఇక్కడ కాకుండా ఇతర చోట ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రూప్–1 మెయిన్స్

**హెచ్ఎండీఏ పరిధిలో 27 వరకు పరీక్షలు**

**– ఉత్కంఠకు తెరదించిన ప్రభుత్వం**

**– ఉద్రిక్త పరిస్థితుల్లోనూ వాయిదా వేయకుండా ముందుకే**

**– పరీక్షా కేంద్రాల వద్ద పోలీసుల పటిష్ట బందోబస్తు**

**– మధ్యాహ్నం ఒకటిన్నర వరకే అభ్యర్థులకు అనుమతి**

**– ఆ తర్వాత గేట్లు మూసివేత**

**– హాజరుకానున్న 31,383 మంది అభ్యర్థులు**

హైదరాబాద్: గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే సోమవారం నుంచి యథాతథంగా జరగనున్నాయి. హెచ్ఎండీఏ పరిధిలో ఈనెల 27వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. అయితే గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలపై చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది. ఈ పరీక్షలను వాయిదా వేయాలనీ, 29 జీవోను రద్దు చేయాలని అభ్యర్థులు శనివారం పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ సమయంలో గ్రూప్–1 పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, అధికారులు, న్యాయ నిపుణులతో అర్ధరాత్రి వరకు చర్చలు జరిగాయి. ఆదివారం ప్రభుత్వం కీలకమైన ప్రకటన చేస్తుందంటూ ప్రచారం జరిగింది. కానీ ఆదివారం రాత్రి వరకు ఎలాంటి ప్రకటన వెలువడ లేదు. ఇంకోవైపు గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేస్తున్నట్టుగానీ, 29 జీవోను రద్దు చేస్తున్నట్టు లేదంటే సవరిస్తామంటూ ఎలాంటి ప్రకటనను అటు ప్రభుత్వం, ఇటు టీజీపీఎస్సీ ఇవ్వలేదు. అనేక ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా, అభ్యర్థులు ఆందోళన చేస్తున్నా గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలను నిర్వహించడానికే ప్రభుత్వం మొగ్గు చూపింది. దీంతో ఉత్కంఠకు తెరపడింది. సోమవారం నుంచి గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు జరుగుతాయి. రాష్ట్రంలో 2011 తర్వాత గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు ఇప్పుడే జరుగుతున్నాయి. దీంతో అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు చేసింది. ఏ విధమైన పొరపాట్లకు తావు లేకుండా, అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నది. ఇంకోవైపు అభ్యర్థుల ఆందోళనల నడుమ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నిఘా నీడలో ఈ పరీక్షలు జరగబోతున్నాయి. హైదరాబాద్‌లో ఎనిమిది, రంగారెడ్డిలో 11, మేడ్చల్ మల్కాజిగిరిలో 27 కలిపి మొత్తం 46 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. 563 గ్రూప్–1 పోస్టుల భర్తీకి




ఈ ఏడాది ఫిబ్రవరి 19న గ్రూప్–1 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్–1 ప్రిలిమినరీ రాతపరీక్షను జూన్ తొమ్మిదిన నిర్వహించింది. ఈ పరీక్షకు 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 3.02 లక్షల మంది హాజరయ్యారు. వారిలో 31,383 మంది అభ్యర్థులు గ్రూప్–1 మెయిన్స్‌కు ఎంపికయ్యారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీలను ఏర్పాటు చేసి అధికారులు పర్యవేక్షిస్తున్నారు. టీజీపీఎస్సీ కార్యాలయంలో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించేందుకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయి. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉండబోదని అధికారులు స్పష్టం చేశారు. సకాలంలో చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక బస్సులను నడపనున్నట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

# కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం



హనుమకొండ, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పి. ప్రావీణ్య వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు అందించిన వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై నుండి 106 వినతులు అందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# హాట్ టాపిక్‌గా మారిన దుబ్బాక రాజకీయం

సిద్దిపేట: మధ్య కాలంలో ఆ నియోజకవర్గ రాజకీయం ఎప్పుడు హాట్ టాపిక్ గానే ఉంటుంది. అక్కడ ఉన్న మూడు పార్టీల నేతలు ఢీ అంటే ఢీ అని వ్యవహరిస్తూ, ఎవరికి వారు తగ్గేదేలే అన్నట్లుగా మారడంతో ఆ నియోజచర్గంలో నిత్యం ఏదో ఒక రచ్చ నడుస్తూనే ఉంది.తాజాగా ప్రోటోకాల్ రచ్చతో మరోసారి వార్తల్లోకి వచ్చిందా నియోజకవర్గం. ఇంతకీ ఏంటా నియోజకవర్గం, కథేంటో ఇప్పుడు తెలుసుకుందాం.అప్పటి టీఆర్ఎస్ పార్టీ ఓటమి మొదలైన దుబ్బాక నియోజకవర్గం ఇప్పుడు పొలిటికల్‌గా హాట్ టాపిక్‌గా మారింది. దుబ్బాక రాజకీయం రోజు రోజుకు రసవత్తరంగా మారుతోంది. అక్కడ ఏ పార్టీ ప్రోగ్రాం జరిగిన ఎదో ఒక గొడవ జరగడం వార్తల్లోకి ఎక్కడం పరిపాటిగా మారుతోంది. గొడవలు ఎందుకులే మన పని మనం చేసుకుందాం అనే లీడర్ అస్సలు కనిపించడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక ఇక్కడ ఉన్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొందని ఇటీవల జరిగిన సంఘటనలు చూస్తుంటే అర్థమవుతోంది. ఈ మూడు పార్టీల నేతలకు క్షణం కూడా పడడం లేదు. దీంతో ఎవరికి వారు ప్రోగ్రాం చేసుకున్న ఎదో ఒక రకంగా గొడవ జరుగుతూనే ఉంది. ఈ నియోజకవర్గ పరిధిలో ఏ పార్టీ ప్రోగ్రామ్ అయిన జరుగుతుంది అంటే ఇక్కడ ఉన్న పోలీస్‌లకు టెన్షన్ మొదలవుతుంది. ఎప్పుడు ఏ గొడవ జరుగుతుందో అని పోలీసులు సైతం టెన్షన్ పడే పరిస్థితి నెలకొంది. ఇక రాను రాను ఈ గొడవలు పెరుగుతూనే ఉన్నాయి కానీ తగ్గడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రోటోకాల్ వివాదం తీవ్ర స్థాయిలోకి వెళ్లిందట. మొన్నటికి మొన్న ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ ఓ కార్యక్రమానికి వస్తే కూడా అక్కడ ప్రోటోకాల్ రగడ జరిగింది. నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సభ వేదిక పైకి ఎక్కగానే బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున్న గొడవకు దిగారు. మరో వైపు బీజేపీ నేతలు కూడా పెద్ద ఎత్తున్న నినాదాలు చేయడంతో ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ ప్రోగ్రాం మధ్యలో నుండే వెళ్లిపోవాల్సిన పరిస్థితి వచ్చింది.

కాగా ఇక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభకర్ రెడ్డి బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఇద్దరికి ఒకరు అంటే ఒకరికి అసలు పడడం లేదని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. వీరికి తోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కూడా వీరితో ఉప్పు నిప్పు లాగే ఉంటున్నారని, అందుకే ఈ నియోజకవర్గ పరిధిలోని ఈ మూడు పార్టీల కార్యకర్తలు కూడా వారి వారి నేతల తీరుగానే ఉంటున్నారని చర్చ నడుస్తోంది. అందుకే ఇక్కడ ఉన్న మూడు పార్టీల మధ్య ఎప్పుడు ఎదో ఒక గొడవ జరుగుతూనే ఉంది.

మొన్నటికి మొన్న దుబ్బాకలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పర్యటనను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు అత్యుత్సాహం చూపించారని వచ్చిన విషయం తెలిసిందే. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం నెలకొని తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. దుబ్బాకలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి వస్తున్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కాన్వయ్‌ని అడ్డుకునేందుకు ప్రయత్నించారని, బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. అంతటితో ఆగకుండా కాంగ్రెస్ నాయకులకు పోటీగా రంగంలోకి దిగారు. శివాజీ చౌక్ వద్దకు ఎమ్మెల్యే కాన్వయ్ వస్తుండగా..కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు స్పందిస్తూ కాంగ్రెస్‌కు, సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు కోడి గుడ్లు విసిరేందుకు ప్రయత్నించారు. పోలీసుల జోక్యంతో రెండు పార్టీల నేతలు అక్కడి నుంచి వెనుదిరిగారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నట్లుగా వ్యవహరిస్తుండటం హాస్యాస్పదంగా మారిందని ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తమవంతుగా పోరాడుతుంటే, కాంగ్రెస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నాలు చేయడం సిగ్గు చేటు అని కేపీఆర్ విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ప్రజలు గమనిస్తున్నారన్న ఆయన. త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కాగా ఒకప్పుడు దుబ్బాక నియోజకవర్గం అంటే చాలా కొద్ది మందికే తెలిసేది కానీ, రామలింగారెడ్డి మరణంతో వచ్చిన ఉప ఎన్నికలతో దుబ్బాక రాష్ట్ర వ్యాప్తంగా హాట్ నియోజకవర్గంగా మారింది. ఉప ఎన్నికలప్పుడు మొదలైన అగ్గి ఇప్పటి వరకు చల్లారడం లేదని, అప్పుడు బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీగా ఉంటే. ఇప్పుడు బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ అండ్ కాంగ్రెస్ గా మారిందని చర్చించుకుంటున్నారు.

# నూతన ఉపాధ్యాయులకు ఘనంగ సన్మానం



దేవరకద్ర, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండలానికి నూతనంగా డీఎస్సీ 2024 ద్వారా నియమితులైన, ఉపాధ్యాయులకు తపస్ (%ఖబూ%) మదనాపురం శాఖా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఫారూక్ హుస్సేన్, మదనాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి, తపస్ జిల్లా రాష్ట్ర జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, తపస్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల కన్వీనర్ రామ్మోహన్, తపస్ మండల ప్రధాన కార్యదర్శి కిరణ్, జిల్లా కార్యదర్శులు వెంకటేష్ కృష్ణ ప్రసాద్, మహేందర్ గౌడ్, ఈశ్వర్ లాల్, మహిళా ఉపాధ్యాయులు భారతి, శిరీష పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 అభ్యర్థులను.. స్వార్థం కోసం వాడుకోవడం దుర్మార్గం

**– నాడు నిరుద్యోగుల గోడు పట్టని బీఆర్ఎస్ : టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్**

నిజామాబాద్: కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించుమన్నందుకే అరెస్టులు చేసి, నిర్బంధాలు అమలు చేసిన నిరంకుశ ప్రభుత్వ నేతలు.. నేడు నిరుద్యోగ గ్రూప్ వన్ అభ్యర్థులను తమ స్వార్థం కోసం వాడుకోవడం దుర్మార్గమని టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలన విధ్వంసాన్ని తెలంగాణ సమాజం అనుభవించిందని, వాటి తాలూకు శిథిలాల నడుమ తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం జరుగుతున్నదని అన్నారు. నిజామాబాద్ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో టీఎన్జీవో భవనంలో ఆదివారం కోదండరామ్‌కు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ నియంతృత్వ పోకడలో ధ్వంసమయిన ప్రభుత్వ వ్యవస్థలు గాడిన పడుతున్నాయని అభివర్ణించారు. ఒక నియంత దశాబ్దాపు పాలన పాపాలపుట్టగా మారినవైనం తెలంగాణ ప్రజల కండ్ల ముందు కదలాడుతోందని, పాపాల భైరవుల నిజ స్వరూపం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రం కోసం అమరులైన వారి కుటుంబాలకు అడుగడుగున అన్యాయమే జరిగిందని, ఆ అన్యాయాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ప్రజాస్వామిక వాదులపై ఉన్నదని అన్నారు. ఒక వ్యక్తితో తెలంగాణ రాలేదని ప్రజాశక్తితోనే రాష్ట్రం సాకారం అయిందని తెలిపారు. తెలంగాణ జేఏసీ



చైర్మన్, సీనియర్ న్యాయవాది గోపాల్ శర్మ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయం ప్రభుత్వ నీటిపారుదల శాఖ స్థలంలో నిర్మించారని, ఆ అక్రమ కట్టడాన్ని కూల్చివేయించే కార్యక్రమం ప్రజలు చేస్తారని తెలిపారు. జేఏసీ నేతలు వి.ప్రభాకర్, గైని గంగరామ్ ప్రసంగిస్తూ.. ఎన్నో ఆశలు, అకాంక్షలతో, అమరుల త్యాగాలతో సాధించుకున్న స్వరాష్ట్రంలో కేసీఆర్ పదేండ్ల పాలన చేదునే మిగిల్చిందని, ప్రజాస్వామికవాదులు కోరుకున్న తెలంగాణ కానరాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు భాస్కర్, డాక్టర్ రవీంద్ర నాథ్ సూరి, పీఓడబ్ల్యూ నాయకులు గోదావరి, నసీర్, డాక్టర్ మోహన్, ఆశా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బాలో అన్ని సౌకర్యాలు ఉండేలా చూస్తాం

భీంగల్ రూరల్: భీంగల్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలను బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య శాఖపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు.

గత ప్రభుత్వంలో భీంగల్ కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి చాలామంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, తిరిగి అలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా చూస్తామన్నారు. పాఠశాలకు విశాల మైదానం ఉన్నప్పటికీ ఒక లెవెల్ లేదని వివరించగా, తీసి పాఠశాల యందు డైనింగ్ రూమ్,నీటి సౌకర్యం వంటి పనులు చేపడతామని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన టాయిలెట్లను నిర్మిస్తామని అన్నారు. త్వరలో ఇంజనీర్లతో ప్రతిపాదనలు తెప్పించుకొని పాఠశాలకు కావలసిన అన్ని



సౌకర్యాలను కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తున్న కేజీబీవీ ఎస్ఓను టర్మినేట్ చేయాలి

**– ఎస్ఎఫ్ఐ విగ్నేష్ డిమాండ్**

కంటేశ్వర్: మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తున్న కేజీబీవీ మాక్లూర్ ఎస్ ఓ అనురాధ ని టర్మినేట్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ.. ఆర్టికల్ 51 (ఏ) ప్రకారం ప్రతి విద్యా సంస్థలలో సైంటిఫిక్ టెంపర్ ని పెంపొందించాలని, భారత రాజ్యాంగం చెపుతుంటే కేజీబీవీ మాక్లూర్ ఎస్.ఓ మాత్రం మంత్రాలను ప్రోత్సహిస్తుందని అన్నారు. అదేవిధంగా బాధిత విద్యార్థినికి డాక్టర్ల చే చెకప్ నిర్వహించి ధైర్యాన్ని అందించేటట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ ఘటన పైన డిస్టిక్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రెండుసార్లు ఎంక్వయిరీ చేసిన ఆ రిపోర్టును బహిర్గతం చేయకుండా అడుగులకు మాడుగులొత్తుతున్నారని అన్నారు. దాంతో పాటుగా జిల్లా డీఈఓ ఈ అంశంపై అంటి ముట్టనట్టుగా వివరించడం సరికాదని వాపోయారు. విధులు నిర్వహిస్తున్న టీచర్లను ట్రాన్స్ఫర్ లేదా బదిలీ చేయాలని బదిలీ చేస్తేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని వారికి తెలియజేశారు.



వినాయకుని లడ్డూ విషయంలో వేలంపాట పాడకపోతే విద్యార్థినిలు ఫెయిల్ అవుతారని భయభ్రాంతులకు గురి చేశారని అలాంటి ఎస్ ఓ నూ టర్మినేట్ చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ మాక్లూరు నూ ప్రక్షాళన చేయాలని అన్నారు. దినికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు.

# చికెన్ బిర్యానీలో బెక బెక..

**– గచ్చిబౌలిలోని ప్రభుత్వ ట్రిపుల్‌ఐటీ కాలేజీలో ఘటన**

**– ఆలస్యంగా వెలుగులోకి..**




మియాపూర్: రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలోని ప్రభుత్వ ట్రిపుల్‌ఐటీ విద్యాసంస్థ మెస్‌లో విద్యార్థులు తినే చికెన్ బిర్యానీలో కప్ప దర్శనమిచ్చింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐఐటీలోని విద్యార్థులు ఈ నెల 16వ తేదీన కాలేజీలోని మెస్‌లో భోజనం చేస్తున్న సమయంలో బిర్యానీలో కప్ప కనిపించింది. దాంతో విద్యార్థులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. వెంటనే ఈ విషయాన్ని కాలేజీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో విద్యార్థులు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ప్రతిష్టాత్మక ఐఐటీలో విద్యార్థులకు ఇలా కల్తీ ఆహారం అందించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**